సంజూ శాంసన్ సెంచరీ... టీమిండియా భారీ స్కోరు

పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ పేజీలు : 8 సంపుటి : 13 - సంచిక 178 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ శనివారం 09- 11 - 2024 వెల-2

అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయండి: షర్మిల

ఈ నెల 11 నుంచి అసెంబ్లీ సమావేశాలు

విపక్ష హోదా లేకుండా అసెంబ్లీకి వెళ్లి ఏం ఉపయోగం అన్న జగన్

అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకపోతే పదవుల్లో ఉండడం ఎందుకున్న షర్మిల

2లో

అసెంబ్లీకి వెళ్లకపో

కేసీఆర్ కాలిగోటికి కూడా రేవంత్ రెడ్డి సరిపోడు

కనకపు సింహాసనమున' పద్యం సీఎంకు సరిగ్గా సరిపోతుందన్న హరీశ్ రావు

రేవంత్ రెడ్డి తప్పు మీద తప్పు చేస్తున్నారని మండిపాటు

మూసీ మురికి నీళ్లతో కడిగినా రేవంత్ నోటి మురికి పోదని వ్యాఖ్య



తెలంగాణ పల్లె వెలుగు న్యూస్

సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ కాలి గోటికి కూడా సరిపోడని... సీఎం తన స్థాయిని దిగజారి మాట్లాడుతున్నాడని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. 'కనకపు సింహాసనమున శునకము కూర్చుండబెట్టి శుభలగ్నమునం దొనరగ బట్టము కట్టిన వెనుకటి గుణమేల మాను వినురా సుమతీ!' అంటూ పద్యాన్ని కూడా రాసుకొచ్చారు.

-మిగతా2లో

దళిత ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు సమావేశం

వర్గీకరణ అమలుపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం

అధ్యయనానికి త్వరలో కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం వెల్లడి

జిల్లా యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పిన సీఎం

2లో

విజయవాడ టు శ్రీశైలం

సీ ప్లేన్ ట్రయల్ రన్ సక్సెస్

14 సీట్లతో రూపకల్పన

రేపు ప్రారంభించనున్న ఏపీ సీఎం చంద్రబాబు

మీకంటే ఉన్మాదులు ఎవరైనా ఉన్నారా?

సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం

అర్ధరాత్రి అరెస్ట్ చేస్తున్నారని ఆరోపణ

చంద్రబాబు చేసిన పాపాలకేమీ తక్కువలేదని వ్యాఖ్యలు

వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందంటూ ఆ పార్టీ మహిళా నేత లక్ష్మీపార్వతి ధ్వజమెత్తారు. సోషల్ మీడియా కార్యకర్తలను అర్ధరాత్రి అరెస్ట్ చేస్తున్నారంటూ మండిపడ్డారు. చంద్రబాబు చేసిన పాపాలకేమీ తక్కువలేదని, అలాంటి వ్యక్తి ఇవాళ వైసీపీని ఉన్మాదుల కర్మాగారం అంటున్నాడని లక్ష్మీపార్వతి తెలిపారు. “మీకంటే ఉన్మాదులు ఎవరైనా ఉన్నారా? ఒక్కసారి 1993 నుంచి చూసుకుందాం... ఆ రోజు ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి నన్ను బూచిగా చూపారు. లక్ష్మీపార్వతి ఓ రాజ్యాంగేతర శక్తి అని ప్రచారం చేశారు. లక్ష్మీపార్వతి కారణంగానే ప్రభుత్వాన్ని మేం స్వాధీనం చేసుకున్నామని మొత్తం నామీదే నిందలు మోపారు.

2లో

సీఎం రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ బర్త్‌డే విషెస్

రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించిన ప్రధాని

రేవంత్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన చిరంజీవి

ఈ ఏడాది రేవంత్ రెడ్డికి అద్భుతంగా సాగాలని ఆకాంక్షించిన చిరు

సీఎం రేవంత్ రెడికి
2లో

లోకేశ్, పవన్, అనితలకు సారీ చెప్పిన శ్రీరెడ్డి

జగన్ పిటిషన్ పై ఎన్సీఎల్టీలో విచారణ వాయిదా

తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలను ప్రతివాదులుగా పేర్కొంటూ జగన్ పిటిషన్

తనకు తెలియకుండా షేర్లు బదిలీ చేసుకున్నారని ఆరోపణ

షేర్లు యథావిధిగా కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి

కౌంటర్ దాఖలుకు సమయం కోరిన విజయమ్మ, షర్మిల తరపు న్యాయవాది

వివరాలు 2లో

ఎన్సీఎల్టీలో
టిషన్ పై విచారణ వాయిదా

రేపు మహారాష్ట్రకు సీఎం రేవంత్ రెడ్డి

రేపు ముంబైలో కాంగ్రెస్ ముఖ్యమంత్రుల సమావేశం

సమావేశానికి హాజరు కానున్న ఏఐసీసీ ముఖ్యనేతలు

శంషాబాద్ విమానాశ్రయం నుంచి ముంబైకి వెళ్లనున్న సీఎం

రేపు మహారాష్ట్రకు
సీఎం రేవంత్ రెడి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు మహారాష్ట్రకు వెళ్ళనున్నారు. ముంబైలో రేపు కాంగ్రెస్ ముఖ్యమంత్రుల సమావేశం జరగనుంది. ఈ సమావేశం కోసం ఆయన రేపు ఉదయం వెళుతున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయలుదేరి ముంబై చేరుకుంటారు. త్వరలో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహం, రూపొందించాల్సిన మేనిఫెస్టోపై సలహాలు, ఇతర అంశాలపై ఈ భేటీలో చర్చించనున్నారని తెలుస్తోంది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులతో పాటు ఏఐసీసీ అగ్రనేతలు, ముఖ్యనేతలు పాల్గొననున్నారు.

అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయండి: షర్మిల

మచిలీపట్నంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమకు ప్రతిపక్ష హెూదా ఇవ్వనప్పుడు అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి ఏం ఉపయోగం అంటూ జగన్ పేర్కొనడంపై షర్మిల స్పందించారు.

అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకపోతే పదవుల్లో కొనసాగడం ఎందుకని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లనివారు పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అది జగన్ అయినా, ఇతర వైసీపీ ఎమ్మెల్యేలైనా... అసెంబ్లీకి వెళ్లే ఆలోచన లేనప్పుడు పదవుల నుంచి తప్పుకోవాలని సూచించారు.

కేసీఆర్ కాలిగోటికి కూడా రేవంత్ రెడ్డి సరిపోడు

ఇది ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సరిగ్గా సరిపోతుందన్నారు.

రేవంత్ రెడ్డి తప్పుమీద తప్పు చేసి వదరబోతులా ప్రవర్తిస్తున్నారని, ఆయన తీరును ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. నీ పుట్టిన రోజు నాడు... తండ్రి వయసున్న కేసీఆర్ మీద, తెలంగాణ కోసం కొట్లాడిన గొప్ప వ్యక్తి మీద, నువ్వు చేసిన నీచమైన వ్యాఖ్యలు అత్యంత హేయమని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. నీలాగా వికృతంగా మాట్లాడే ముఖ్యమంత్రిని ఈ దేశం ఎప్పుడూ చూసి ఉండదన్నారు. మూసీ నీళ్ళ మురికితో కడిగినా నీ నోరు మురికి పోదని... నీ వంకర బుద్ధి మారదని అన్నారు.

నీలాగా చిల్లరగా మేం మాట్లాడలేమన్నారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని, అభివృద్ధి పథంలో నడిపిన గంభీరమైన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదే అన్నారు. కానీ బ్యాగులు మోసి, బ్యాగులు పంచి అడ్డదారిలో అధికారంలోకి వచ్చిన నీచ చరిత్ర నీదని ముఖ్యమంత్రిపై మండిపడ్డారు. నీ దోపిడీని, నీ దొంగబుద్ధిని నిరూపించి ప్రజా క్షేత్రంలోనే నీకు బుద్ధి చెబుతాం అని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పిచ్చి ప్రగల్భాలు మానుకొని పరిపాలన మీద దృష్టి పెట్టాలని హితవు పలికారు. నిరంకుశత్వాన్ని మానుకొని నిర్మాణాత్మక నిర్ణయాలపై శ్రద్ధ వహించాలన్నారు.

జగన్ పిటిషన్ పై ఎన్సీఎల్టీలో విచారణ వాయిదా

వైసీపీ అధినేత జగన్ తమ కుటుంబ ఆస్తుల వ్యవహారంలో నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్సీఎల్టీ) లో పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. ఈ పిటిషన్ లో ఆయన తన తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలను ప్రతివాదులుగా పేర్కొనడం సంచలనం సృష్టించింది.

తనకు సమాచారం అందించకుండా తల్లి, సోదరి షేర్లు బదిలీ చేసుకున్నారని జగన్ తన పిటిషన్ లో ఆరోపించారు. షేర్ల బదిలీ ఫారాలు సమర్పించకుండానే తమ పేరిట మార్చుకున్నారని వివరించారు. జగన్, వైఎస్ భారతి, క్లాసిక్ రియాలిటీ పేరిట షేర్లు కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని తన పిటిషన్ లో కోరారు. 51.01 శాతం షేర్లు యథావిధిగా కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

తాజాగా, ఎన్సీఎల్టీ ఈ పిటిషన్ పై నేడు విచారణ చేపట్టింది. వాదనల సందర్భంగా... కౌంటర్ దాఖలు చేసేందుకు కొంత సమయం కావాలని విజయమ్మ, షర్మిల తరపు న్యాయవాది ఎన్సీఎల్టీని కోరారు. అనంతరం, ఎన్సీఎల్టీ విచారణను డిసెంబరు 13కు వాయిదా వేసింది.

కదంతొక్కిన గిరిజన విద్యార్థులు

విద్యార్థి సమాఖ్య
జరిగే అసెంబ్లీ సమావేశంలో జి.ఓ
షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక
24
ఛలో ఐటిడిఏ

ఐటీడీఏ కార్యాలయం ముందు ధర్నా చేపడుతున్న విద్యార్థులు

జిల్లా కేంద్రంలో ర్యాలీ, ఐటీడీఏ ముందు ధర్నా
జీవో 3ని పునరుద్ధరణ, షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉద్యోగాలను ఎస్టీలతోనే భర్తీ చేయాలని డిమాండ్

పాడేరు, జీవో 3ని పునరుద్ధరించాలని, ఏజెన్సీలో ఉద్యోగాలను గిరిజన అభ్యర్థులతో మాత్రమే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘం, గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో విద్యార్థులు శుక్రవారం ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. తొలుత గిరిజన సంఘం నేతలు, విద్యార్థులు స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానం నుంచి ఐటీడీఏ కార్యాలయానికి ర్యాలీగా చేరుకుని అక్కడ ధర్నా చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాల్‌దేవ్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కె.రాధాకృష్ణ మాట్లాడుతూ.. గిరిజన స్పెషల్ డీఎస్సీ ద్వారా మాత్రమే గిరిజన ప్రాంతంలోని ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, ఆదివాసీ షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామక చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో గిరిజనులకు న్యాయం చేయకుంటే చలో అసెంబ్లీ చేపడతామని ప్రకటించారు.

గిరిజనులకు అన్యాయం చేసిన వైసీపీ ప్రభుత్వం

జీవో 3ని 2020లో రద్దు చేస్తే.. వైసీపీ ప్రభుత్వం దానిపై కనీసం రివ్యూ పిటిషన్ అయినా దాఖలు చేయలేదని పి.బాల్‌దేవ్, కె.రాధాకృష్ణ విమర్శించారు. గిరిజన ప్రాంతంలోని కేజీబీవీలు, ఏకలవ్య మోడల్ స్కూళ్లలో ఉపాధ్యాయులు, మినిమమ్ టైమ్ స్కేల్ టీచర్లు, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలను సైతం గిరిజనులు కాని వారితో భర్తీ చేసిందన్నారు. అలాగే గిరిజనులకు న్యాయం చేసేందుకు గత వైసీపీ ప్రభుత్వం కనీసం ప్రయత్నించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్యలతో గిరిజనులకు తీవ్రంగా నష్టపోయారన్నారు. అలాగే తాము అధికారంలోకి వస్తే జీవో 3ని పునరుద్ధిస్తామని ఈ ఏడాది జనవరి 20న అరకులోయలో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని, ఆయన హామీ మేరకు జీవో 3ని పునరుద్ధరించాలన్నారు. ఈనెల 11వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఈ సమస్యపై చర్చ జరగాలని నేతలు కోరారు. అనంతరం వారి సమస్యలపై ఐటీడీఏ పీవో వి.అభిషేక్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ ఆందోళనలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.ధర్మన్నపడాల్, కార్యదర్శి పాలికి లక్కు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జీవన్, కృష్ణ, ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్, కృష్ణ, వివిధ గిరిజన సంఘాల నేతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

దళిత ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు సమావేశం

కూటమి పార్టీ దళిత ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం సచివాలయంలో సమావేశమయ్యారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై ఎమ్మెల్యేలతో చంద్రబాబు చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ అమలుపై కీలక నిర్ణయాన్ని తెలియజేశారు. ఎస్సీ జనాభా దామాషా ప్రకారం జిల్లా యూనిట్ గా వర్గీకరణ అమలు చేయనున్నట్లు ప్రకటించారు. అధ్యయనానికి త్వరలో కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదలలో జాప్యం లేకుండా నెల రోజుల్లోనే నివేదిక అందేలా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. వర్గీకరణ అమలు ద్వారా దళితుల్లోని ఉప కులాలందరికీ సమాన అవకాశాలు కల్పించి వారికి ఊతం ఇచ్చేలా పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు పలు సూచనలు చేయగా, వాటిపై సీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఇటీవల సుప్రీం కోర్టు తీర్పుతో పాటు ఎన్నికల్లో హామీ కూడా ఇచ్చామని, టీడీపీయే మొదటి నుంచి దళితులకు అండగా ఉందని సీఎం అన్నారు.

దళితుల అభివృద్ధికి అన్ని రకాలుగా తోడ్పాటు అందిద్దామని పేర్కొన్నారు. ఇటీవల ఎన్నికల్లో 29 ఎస్సీ శాసనసభ నియోజకవర్గాల సీట్లకు గానూ 27 స్థానాల్లో కూటమి అభ్యర్థులను ప్రజలు గెలిపించారని, వారి నమ్మకాన్ని నిజం చేస్తామని తెలిపారు.

ఒక్కసారి ఎమ్మెల్యేగా ఉంటారా.. మరింత కాలం ఎమ్మెల్యేగా ఉంటారా? అనే విషయం మీ చేతుల్లో కూడా ఉందంటూ సీఎం చలోక్తి విసిరారు. దళితుల అభివృద్ధి, సంక్షేమం అమలుపై ఎప్పటికప్పుడు చర్చించేందుకు తరచు దళిత ఎమ్మెల్యేలతో సమావేశం కావాలని ఈ సందర్భంగా సీఎం నిర్ణయించారు.

మీకంటే ఉన్మాదులు ఎవరైనా ఉన్నారా?

ఆ రోజున 75 ఏళ్ల వయసులో ఎన్టీఆర్ ను ఎంతో క్షోభకు గురిచేసి, ఆయనను పరలోకానికి పంపించావు. మీకు తోడు ఈనాడు పత్రిక. పిచ్చి పరాకాష్ఠకు చేరిందో, అంతకుమించిన స్థాయికి చేరిందో కానీ... అప్పటినుంచి సమాజాన్ని తప్పుదోవ పట్టించాలని మీరిద్దరూ ఆడుతున్న నాటకాన్ని, మీ దుర్మార్గమైన చర్యలను ఎప్పటికప్పుడు అడ్డుకోవడానికి ఎవరో ఒకరం వస్తూనే ఉన్నాం. అయినప్పటికీ మీలో మార్పేమీ లేదు.

ఈ ప్రపంచంలో ఎవరైనా మారతారేమో కానీ... చంద్రబాబు, ఈనాడు వంటి పనికిమాలినవాళ్లు ఎప్పటికీ మారరు. ఈనాడును చెత్తబుట్టలో వేయాలని ఎన్టీఆర్ ఎప్పుడో చెప్పారు. అలాంటి, చెత్తబుట్టలో వేయాల్సిన పేపర్ ను అడ్డుపెట్టుకుని ఈ రోజు మీరు ఆడుతున్న నాటకాలు స్పష్టంగా తెలుస్తూనే ఉంది. ఇప్పుడు రామోజీ లేకపోయినా ఆయన కొడుకు తయారయ్యాడు. జగన్ ప్రభుత్వంలో మార్గదర్శిపై కేసు వేస్తే, ఈ ప్రభుత్వం దాన్ని వెనక్కి తీసుకుంది. ఈ కేసులో మేం పాలుపంచుకోవడంలేదని చెప్పింది.

ఆ రోజు ఎన్టీఆర్ గారు, నేను ఎంతో కష్టపడి అధికారాన్ని సాధించుకున్నాం. సోషల్ మీడియా లేని ఆ రోజుల్లో కూడా పేపర్లో నీచమైన రాతలు రాయించారు. ఇంతకంటే ఉన్మాద చర్య ఇంకొకటి ఉంటుందా? ఇవన్నీ మేం అంటున్న మాటలు కాదు... చంద్రబాబు నాకంటే పెద్ద నటుడు అని, అతడికి రామోజీ తోడయ్యాడు... ఇద్దరూ కలిసి ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేస్తున్నారు అని ఆ రోజున ఎన్టీఆర్ కూడా అన్నారు.

ఎన్టీఆర్ గారు నిన్ను తిట్టని తిట్టు లేదు. ఆడియోలు, వీడియోలతోనూ తిట్టారు. దాన్ని బట్టే నువ్వెలాంటి వాడివో అర్థమవుతుంది" అంటూ లక్ష్మీపార్వతి సీఎం చంద్రబాబుపై ధ్వజమెత్తారు.

సీఎం రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ బర్త్‌డే విషెస్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రధాని ఆకాంక్షించారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పోస్ట్ చేశారు.

"తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన దీర్ఘకాలం ఆయురారోగ్యాలతో జీవించాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను" అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

మోదీ బర్త్‌డే విషెస్‌పై స్పందించిన రేవంత్ రెడ్డి.. "హృదయపూర్వక శుభాకాంక్షలకు కృతజ్ఞతలు" అని రీట్వీట్ చేశారు.

మరోవైపు మెగాస్టార్ చిరంజీవి కూడా సీఎం రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది రేవంత్ రెడ్డికి అద్భుతంగా సాగాలని, ఆయన దీర్ఘాయుష్షుతో పాటు మంచి ఆరోగ్యంతో ఉండాలని చిరంజీవి ఆకాంక్షించారు.

"గౌరవనీయులైన సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు! ఈ ఏడాది మీకు అద్భుతంగా ఉండాలి. ప్రజల సేవలో మీరు విజయవంతం కావాలి. మంచి ఆరోగ్యంతో దీర్ఘాయుష్షు పొందాలని కోరుకుంటున్నాను!" అని చిరు ట్వీట్ చేశారు.కాగా, సీఎం రేవంత్ రెడ్డి 1969 నవంబర్ 8న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని మహబూబ్‌నగర్‌లోని కొండారెడ్డి పల్లిలో జన్మించారు. శుక్రవారంతో ఆయనకు 55 ఏళ్లు. ఇక రేవంత్ రెడ్డి 2023 డిసెంబర్ 7న తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆయన మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యునిగా పనిచేశారు.

అబ్ కీ బార్ ట్రంప్ సర్కార్!

ప్రజాస్వామ్య పవనాలను ఎవరు ఆపగలరు? మరి రెండు నెలలలోగా ముగియనున్న 2024 సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామిక సమాజాలకు ఒక మరపురాని ప్రత్యేక సంవత్సరంగా గుర్తుండిపోతుంది. ఎన్నికల సంవత్సరాలు అన్నిటికీ తల్లిలాంటి ఈ సంవత్సరంలో 60కు పైగా దేశాలలో జాతీయ స్థాయి ఎన్నికలు జరిగాయి. అనేక దేశాలలో ప్రజలు దిగ్భ్రాంతికరమైన తీర్పునిచ్చారు. ప్రభుత్వాలు మారాయి. ఎదురులేని మొనగాళ్లలా వ్యవహరించిన నేతలు అధికార వైభవం కోల్పోవడమో లేక తగ్గిపోవడమో జరిగింది. గతంలో ప్రజల చేత తిరస్కరించబడిన నాయకులు అనూహ్యమైన ప్రజా మద్దతుతో మళ్లీ అధికారానికి వచ్చారు.

ఈ ఏడాది వేసవిలో భారతీయ ఓటర్లు నడుస్తున్న చరిత్రను విస్మయపరిచారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీకి 400కు పైగా సీట్లు ఖాయమనుకుంటే గత పదేళ్లుగా అధికారంలో ఉన్న ఆ పార్టీ ఈ సారి పార్లమెంటరీ మెజారిటీని కోల్పోయింది. ప్రధాని మోదీ ఒక సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అనివార్యమయింది. ఆ తరువాత జూలైలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి పథనిర్దేశకులు అయిన బ్రిటిష్ ప్రజలు యువనేత, సాహసోపేత ప్రధానమంత్రి రిషి సునాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటువేశారు. ప్రతిపక్షమైన లేబర్ పార్టీని అనూహ్య మెజారిటీతో గెలిపించారు. సునాక్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని చాలా మంది ముందుగానే భావించినప్పటికీ లేబర్ పార్టీకి తిరుగులేని మెజారిటీ లభించడం అందరినీ ఆశ్చర్యపరిచింది.

ఇక అమెరికా. ప్రపంచంలో అత్యంత పురాతన ప్రజాస్వామిక దేశమైన అమెరికాలో మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన ఘనవిజయంతో చరిత్ర సృష్టించారు. అధ్యక్షుడుగా ఉండి ఎన్నికలలో ఓడిపోయి తదుపరి పర్యాయం అధ్యక్ష ఎన్నికలలో ఘనవిజయం సాధించిన అధ్యక్షుడుగా ట్రంప్ తనకొక విలక్షణ కీర్తిని సృష్టించుకున్నారు. గత 120 సంవత్సరాలలో ఒక అధ్యక్షుడు ఒకసారి విజితుడై మళ్లీ విజేత కావడం ఇదే మొదటిసారి. రిపబ్లికన్ పార్టీ తరపున పోటీ చేసిన మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, డెమొక్రాటిక్ పార్టీ తరపున పోటీ చేసిన కమలా హారిస్ మధ్య పోటీ సమస్థాయిలో ఉందని ఎవరు గెలుస్తారనేది కచ్చితంగా చెప్పలేమని ఓటర్ల సర్వేలు ఘంటాపథంగా వెల్లడిస్తూ వచ్చాయి. అయితే అమెరికన్ ఓటర్ల తీర్పు ఆ అంచనాలకు విరుద్ధంగా ఉండి ప్రపంచ ప్రజలను చకితపరిచింది.

ప్రపంచ ప్రధాన ప్రజాస్వామిక దేశాల ప్రజల తీర్పులలో ఒక స్పష్టమైన పద్ధతి లేదా రీతి గోచరమవుతుందా? ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఎన్నిక, అధికారంలో ఉన్న నేతలు, పార్టీలకు ఒక స్పష్టమైన హెచ్చరికే అవడం పరిపాటి. అధికారంలో ఉన్న వారి పట్ల ఓటర్లలో వ్యక్తమయ్యే అసంతృప్తి, ఆగ్రహం పాలకులకు తెలుస్తూనే ఉండడం కూడా కద్దు. తత్కారణంగా తాము అధికారాన్ని నిలబెట్టుకోవడం కష్టమవుతుందనే జడుపు కూడా వారికి కలుగుతుంది. అమెరికా ఉపాధ్యక్షురాలు, డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ ఓటమికి ఒక ప్రధాన కారణం. పదవీ విరమణ చేయనన్న అధ్యక్షుడు జో బైడెన్ ప్రభుత్వ పాలన, విధానాలలో ఆమె భాగస్వామ్యమే.

ప్రజలలో సాధారణంగా ప్రభుత్వ వ్యతిరేకత ఉంటుందనే సూత్రానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత సార్వత్రిక ఎన్నికల వరకు ఒక మినహాయింపుగా ఉండేవారు. అయితే 2024 లోక్‌సభ ఎన్నికలలో ఆయన పార్టీ సైతం 63 స్థానాలను కోల్పోయింది. ఒక దశాబ్ద కాలంగా బీజేపీలోను, దేశ రాజకీయాలలోను తిరుగులేని రీతిలో ఉన్న ప్రభావ ప్రాబల్యాలకు తీవ్ర విఘాతం వాటిల్లింది. నిజమైన ప్రజాస్వామ్య ఎన్నికలలో ఒక అధికార పక్షం గతంలో కంటే మరింత మెజారిటీతో మళ్లీ అధికారానికి రావడమనేది అరుదుగా జరుగుతుంది. ప్రజలలో ప్రభుత్వ వ్యతిరేక మనస్థితి నెలకొనడానికి కారణం ఆర్థిక వ్యవస్థ. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల ప్రభుత్వాలు కోవిడ్ అనంతర ఆర్థిక దురవస్థల నెదుర్కోవడంలో సతమతమవుతున్నాయి. సంపన్న రాజ్యమైన అమెరికాలో సైతం కొత్త ఉద్యోగాల సృష్టి జరగలేదు. ఉన్న ఉద్యోగాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ప్రజల ఆదాయాలు పడిపోయాయి. జీవన వ్యయాలు అంతకంతకు పెరిగిపోసాగాయి. మరి స్వల్ప ఆదాయాలతో బతుకులను ఈడుస్తున్న కార్మిక శ్రేణులు డోనాల్డ్ ట్రంప్‌కు గట్టి మద్దతుదారులుగా ఉండడంలో ఆశ్చర్యమేముంది? ఆర్థిక వ్యవస్థను బాగుపరచగల సమర్థుడు ఎవరన్నదే ఓటర్ల ఆలోచన. అటువంటి సమర్థ నేతను వారు ట్రంప్‌లో చూశారు. ఆయన విజేత అయ్యారు. భారత్‌లో సైతం లోక్‌సభ ఎన్నికలలో అటువంటి పరిస్థితే ఉన్నది.. ఉదాహరణకు 'సంవిధాన్ ఖత్రే మే హై' (ప్రమాదంలో రాజ్యాంగం) అన్న నినాదం దళిత ఓటర్లను బాగా ప్రభావితం చేసింది. రిజర్వేషన్ల ప్రయోజనాలను కోల్పోవడం జరిగితే తమకు ఉద్యోగావకాశాలు దాదాపుగా మృగ్యమవుతాయని దళితులు భయపడ్డారు. సరే, రైతుల దుస్థితి గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వ్యవసాయ రంగ దురవస్థలు, అనిశ్చిత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పాలక బీజేపీ 'చార్ సౌ ఆర్' స్వప్నాన్ని భంగపరిచాయి.

ఓటర్ల ప్రాధాన్యాల్లో సాంస్కృతిక గుర్తింపు ఒక ప్రధాన అంశంగా ఉండడమనేది ప్రజల తీర్పుల్లో స్పష్టంగా కనిపిస్తున్నది. ఉదాహరణకు అమెరికాలో కమలా హారిస్ మద్దతుదారులు మరింత సమ్మిళిత 'కొత్త' అమెరికాను నిర్మించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. అన్ని మతాల, సకల జాతుల ప్రజలను సమానంగా గౌరవించే ఒక 'కొత్త' అమెరికాను నిర్మించుకోవల్సిన సమయమాసన్నమయిందని వారు వాదించారు. అమెరికన్ సమాజం 'వైవిధ్యం'తో వర్ధిల్లాలన్న వాదనను డోనాల్డ్ ట్రంప్ తలకిందులు చేశారు. వలస వచ్చిన, వస్తున్న వారికి వ్యతిరేకంగా ఆయన మాట్లాడారు. భిన్న జాతుల, మతాలకు చెందిన వలసకారులు అమెరికన్ల శ్రేయస్సును దెబ్బ తీస్తున్నారని ఆయన వాదించారు. ట్రంప్ ధోరణి గత లోక్‌సభ ఎన్నికలలో ప్రధాని మోదీ, బీజేపీ నాయకుల ధోరణికి భిన్నమైనది కాదు.

నాగరిక విలువలు సమున్నతంగా ఉన్న ప్రపంచంలో అయితే, ట్రంప్, మోదీ, యోగి లాంటి నేతల విద్వేషపూరిత వ్యాఖ్యలు తీవ్రంగా గర్హింపబడేవి. అయితే 2024 ఎన్నికల ప్రచారాల్లో అటువంటి వ్యాఖ్యలు ఓటర్లలో అత్యధిక సంఖ్యాకులను తమ ఊహాత్మక 'అంతర్గత' శత్రువుకు వ్యతిరేకంగా పరిణమింపచేశాయి. మరింత సమ్మిళిత సమాజం కోసం కమాలా హారిస్ చేసిన విజ్ఞప్తిని ఆమె ప్రత్యర్థులు పూర్తిగా వామపక్ష%–% ఉదార వాద రాజకీయ దృక్పథానికి మితిమీరిన ప్రాధాన్యమిస్తుందని, అది 'శ్వేతజాతి' అమెరికన్ల ప్రయోజనాలను దెబ్బతీస్తుందని దుయ్యబట్టారుబీ మన దేశంలో 'భిన్నత్వంలో ఏకత్వం' అనే నెహ్రూ ఆదర్శానికి నిబద్ధులయిన వారిని 'బూటకపు లౌకికవాదులు'గా కొట్టివేయడం జరుగుతుంది.

ఒక విధంగా శక్తిమంతమైన రాజకీయ నాయకులు అయిన డోనాల్డ్ ట్రంప్, నరేంద్ర మోదీ ఒకే విధమైన విజయ సూత్రాన్ని కనుగొన్నారు. స్వాతంత్ర్య శతాబ్ది (2047) నాటికి 'వికసిత్ భారత్' అనే స్వప్నాన్ని మోదీ పూయించగా 'అమెరికాను మళ్లీ గొప్ప దేశం'గా రూపొందిస్తానని డోనాల్డ్ ట్రంప్ వాగ్దానం చేశారు. జాతీయవాద భావోద్వేగాలను దృఢతరం చేసే ఈ జనాకర్షక నినాదాలు ట్రంప్%–% మోదీ రాజకీయ సందేశాలలో ప్రధానాంశాలుగా ఉంటున్నాయి. 'బయటి వ్యక్తుల' పట్ల భయాలు సృష్టించడం ఇరువురి ప్రచారాలలో ఒక ఉమ్మడి అంశం. అమెరికాలో ప్యూరిటోరికన్, హైతియన్ వలసకారులకు వ్యతిరేకంగా ట్రంప్, భారత్‌లో రోహింగ్యాలు లేదా బంగ్లాదేశీ ఘుస్‌పేటియా (చొరబాటుదారులు)కు వ్యతిరేకంగా మోదీ ఉద్దేశపూర్వకంగా అనుసరిస్తున్న వ్యూహాలలో భాగంగానే 'బయటి వ్యక్తుల' పట్ల భయాలు రెచ్చగొట్టడం జరుగుతోంది. ఒక విభిన్న అస్తిత్వాన్ని పటిష్ఠం చేసుకునేందుకు అనుసరిస్తున్న జాగరూక వ్యూహమది: అమెరికాలో ట్రంపియన్ అమెరికనిజం, భారత్‌లో బీజేపీ హిందుత్వ భావజాలాలు ఒక జాతీయవాద దాడిగా వ్యక్తమవుతున్న అదుపులేని, చేయలేని సాంస్కృతిక వక్కాణింపు ప్రాతిపదికపై ప్రభవించినవే.

ఈ వ్యూహాలు చెప్పుకోదగిన రీతుల్లో ఫలిస్తున్నాయి. కారణమేమిటి? అటు అమెరికాలోను, ఇటు భారత్ లోను ప్రతిపక్షాలు తమ సొంత ప్రత్యేక విధానాలను ప్రతిపాదించడానికి బదులుగా, భావజాల ప్రత్యర్థుల వ్యక్తిత్వాలను సవాల్ చేయడమనే వలలో చిక్కుకోవడమే. భారత్‌లో ప్రతిపక్షాలు ఎంతకూ మోదీని విమర్శించడానికే పరిమితమవుతున్నాయిబీ అలాగే అమెరికాలో డెమొక్రాట్లు అమెరికా భవిష్యత్తు విషయమై ఒక సుసంబంధ దార్శనికతతో ఓటర్లను కొత్త సమున్నత లక్ష్యాల సాధనకు ప్రేరేపించడానికి బదులుగా నిరంతరం ట్రంప్ వ్యక్తిత్వంలోని లోపాలు, లొసుగులను ఎండగట్టేందుకే పరిమిత మయ్యారు. ఈ క్రమంలో ట్రంప్ తనను ప్రత్యర్థుల కుట్రకు బాధితుడుగా, వాషింగ్టన్ అధికార వ్యవస్థకు 'బయటి వ్యక్తి'గా చిత్రించుకోవడంలో సఫలమయ్యారు. నరేంద్ర మోదీ తనను తాను 'చాయ్ వాలా కా బేటా'గా చెప్పుకుంటూ 'నామ్ దార్' ప్రత్యర్థులను ఎదుర్కొంటున్న 'కామ్ దార్'గా తనను అభివర్ణించుకుని దేశ ప్రజలను ఆకట్టుకున్న విషయం మనకు బాగా తెలుసు.

డోనాల్డ్ ట్రంప్, నరేంద్ర మోదీ ఇరువురూ స్వతంత్రంగా, సొంత పద్ధతులతో తమ రాజకీయ విజయాలను సాధించుకున్న సమర్థులే. మోదీ తరచు తన విమర్శకులు ఎంతగా పొరపడుతున్నారో రుజువు చేసిన నాయకుడు. ట్రంప్ సైతం ఒకసారి విజితుడు అయిన తరువాత చరిత్రాత్మక విజేతగా ప్రభవించేందుకు తనదైన రీతిలో విజయ పథాన్ని నిర్మించుకున్న అరుదైన నేత. ఐదు సంవత్సరాల క్రితం అమెరికా అధ్యక్ష పదవీ ఎన్నికల సందర్భంలో కాబోయే విజేత అని ట్రంప్‌ను మోదీ తొందరపాటుగా ప్రస్తుతించారు. 'అబ్ కి బార్ ట్రంప్ సర్కార్' అని నినదించారు. 2024లో అమెరికా ఎన్నికల తీరుతెన్నులు ఒక కొత్త విశేషాన్ని సంతరించుకున్నాయి. ప్రపంచ రాజకీయాలలో వాక్శూరులకు ఇంకా స్థానమున్నదన్నదే ఆ విశేషం.

రెవెన్యూ సదస్సుల ద్వారా సత్వరమే భూ సమస్యల పరిష్కారం మంత్రి సవిత

పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.

మునిమడుగు గ్రామంలో రెవెన్యూ సదస్సు లో పాల్గొన్న మంత్రి సవిత

అనంతపురం చీఫ్ బ్యూరో నవంబర్ 8 పల్లె వెలుగు న్యూస్ ప్రజల సమక్షంలోనే భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ నియోజకవర్గంలో పెనుకొండ మండలం మునిమడుగు గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో అధికారులతో కలసి మంత్రి సవిత పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన మంత్రి సవిత అనంతరం మీడియా తో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గ్రామపంచాయతీలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రెవెన్యూ శాఖలో ఆన్లైన్ ట్యాంపరింగ్, రికార్డులు తారు మారుపై అధికారులు గ్రామస్థాయిలో ఫిర్యాదుల స్వీకరించి పరిష్కరిస్తారని గ్రామ స్థాయిలోనే భూ సమస్యలనుపరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని గత వై.సి.పి ప్రభుత్వ పాలనలో రెవెన్యూ పరంగా ప్రజలు అనేక ఇబ్బందులుఎదుర్కొన్నారు, గ్రామస్థాయిలో జరిగే రెవెన్యూ సదస్సులో రెవెన్యూ అధికారులు పాల్గొని, సమస్యలకుపరిష్కారం చూపుతారనిగత ప్రభుత్వంలో ల్యాండ్ టైటిలింగ్ లో జరిగిన మోసాలపై రైతులకు వివరిస్తూ ఈ రెవెన్యూ సదస్సులో పట్టాదారు పుస్తకాల్లో తప్పులు ఏమైనా ఉంటే సరి చేసుకోవాలని తెలియచేసారు. గత ప్రభుత్వం పట్టా పట్టాదారు పుస్తకాలపై ముద్రించిన జగన్ ఫోటోలను తొలగించి భూ సర్వేలో జరిగిన తప్పులను సరిచేస్తూ రాజముద్ర తో ముద్రించిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం అందిస్తుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఆనందరావు ఎమ్మార్వో మరియు విఆర్వోలు సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు, అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండేందుకే నంద్యాల జిల్లా కేంద్రంలో ఇల్లు, ఆఫీస్ ప్రారంభం

- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 08 . పల్లె వెలుగు న్యూస):నంద్యాల పార్లమెంట్ సభ్యురాలుగా గెలిపించుకున్న నా జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసేందుకే నంద్యాల జిల్లా కేంద్రం బొమ్మలసత్రంలో ఇల్లు, ఎంపీ కార్యాలయం సాధాసీధగా శుక్రవారం అర్చకులచే పూజలు చేసి ప్రారంభిచామని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నంద్యాల బొమ్మలసత్రం లో అర్చకులచే శుక్రవారం తెల్లవారుజామున ప్రత్యేక పూజలు చేసి, ఇంట్లో పాలు పొంగించి, గోవుకు పూజ చేసి ఇంట్లో కలియతిప్పి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గృహప్రవేశం, నంద్యాల పార్లమెంట్ టీడీపీ కార్యాలయంలను ప్రారంభించారు.

ఈ సందర్బంగా ఎంపీ శబరి మాట్లాడుతూ జిల్లా కేంద్రం, పార్లమెంట్ కేంద్రం అయిన నంద్యాల పట్టణంలో ఇల్లు, ఆఫీస్ తీసుకొని జిల్లా ప్రజలకు సేవ చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరహరి విశ్వనాథ్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, వీరసింహారెడ్డి, గోరుకల్లు ఎరుకలయ్య, మద్దూరు గ్రామ సర్పంచ్ జి. ప్రదీప్ రెడ్డి, గణపం పుల్లారెడ్డి, కోడూరు సంజీవరెడ్డి, బొమ్మిరెడ్డి, డాక్టర్ ఎం. రామిరెడ్డి, అజయ్, గోపాల్ యాదవ్, పుసులూరు మాజీ సర్పంచ్, సతీష్ కుమార్, కానాల గురునాద్ రెడ్డి తదితరులు ఎంపీ శబరి గృహప్రవేశంలో పాల్గొన్నారు.

వైసీపీ సోసియల్ మీడియా వారికన్నా పశువులు నయం

మహిళల జోలికి వస్తే తాట తీస్తా అన్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు సంఘీభావం తెలుపుదాం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 08 . పల్లె వెలుగు న్యూస్):రాష్ట్రంలో వైసీపీ సోసియల్ మీడియా వారి ఆరాచకాలకు అడ్డు అదుపులేకుండా ఉందని, వారికన్నా పశువులు ఎంతో నయమని, మహిళల జోలికి వస్తే తాట తీస్తా అన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సంఘీభావం తెలుపుదామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ బైరెడ్డి శబరి ఇంట్లో విలేకరులతో మాట్లాడుతూ అధికారం పోయిందన్న అక్కసుతో వైసీపీ నాయకులు, వారి సోసియల్ మీడియా ద్వారా టీడీపీ, జనసేన మహిళలపై అసభ్యకరంగా, మహిళలను కించపరుస్తూ పోస్టింగ్స్ పెట్టడం చాలా భాధేస్తుందని, అసలు వీళ్ళు మనుషులేనా అన్న సందేహం కలుగుతుందన్నారు. రాష్ట్ర హోం మంత్రి అనిత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూతుళ్ళపై కూడా వైసీపీ సోసియల్ మీడియాలో అసభ్యకర పోస్టింగ్స్ పెట్టడం వారి ఆరాచక నైజం తెలియజేస్తుందని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాలా కఠినంగా వ్యవహారిస్తూ కేసులు నమోదు చేసి వైసీపీ సోసియల్ మీడియా వారిని జైల్లో పడుతున్నారని, వారిలో మార్పు రాకుంటే ఇంకా కఠినంగా చర్యలు తీసుకోక తప్పదన్నారు. నంద్యాల జిల్లాలో మహిళల జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆమె హెచ్చరించారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బాధితుడికి అందించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

ఆళ్లగడ్డ. నవంబర్ 08 . పల్లె వెలుగు న్యూస్ ఆళ్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండలం యరుగుడిదిన్నే గ్రామానికి చెందిన భాధితుడు కంచర్ల కృష్ణచైతన్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు. శుక్రవారం శిరివెళ్ల మండలం గుంప్రమానుదిన్నే మజారా గ్రామం రాజానగరంలో ఉత్తర అమెరికా దేశం తెలుగు సంఘం (తానా) అధ్యక్షులు శృంగవరం నిరంజన్ ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హాజరు అయ్యారు. ఈ సందర్బంగా ఎంపీ శబరి మాట్లాడుతూ రుద్రవరం మండలం యరగుడిదిన్నే గ్రామానికి చెందిన కంచర్ల కృష్ణ చైతన్య అనారోగ్యంతో భాధపడుతూ తన ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ ను కోరగా ఎంపీ లెటర్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు భాధితుడికి రూ. 2,28,700 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, ఈ రోజు భాదితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించామని, ఎంపీ గా తాను అడిగిన వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ఎంపీ బైరెడ్డి శబరి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తానా అధ్యక్షులు శృంగవరం నిరంజన్, శిరివెళ్ల మాజీ ఎం పి పి శ్రీకాంత్ రెడ్డి, మాజీ వి ఆర్ ఓ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహంకాళి జస్వంత్ జాతీయస్థాయి ఎంపిక

AP STATE SUB JUNIOUR BADMINTON CHA
Under -13 YEARS BOYS & GIRLS
FROM 4th TO 7th NOVEMBER 2024

STUDIO M
CASA
SAAP
VADLAMUDI MOHAN KRISHNA MEMORIAL
TATE SUB JUNIOUR BADMINTON CHAMPIONSHIPS - 2024

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 08 .పల్లె వెలుగు న్యూస్):నంద్యాల స్థానిక రాజీవ్ గౌతమి దంపతుల కుమారుడు మహంకాళి జస్వంత్ ఇటీవల విజయవాడలో జరిగినటువంటి ఆంధ్ర రాష్ట్ర సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ అండర్ 13 విభాగం నందు డబుల్స్ నందు ప్రథమ స్థానం,సింగిల్స్ నందు ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఏపీ బ్యాడ్మింటన్ సంగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంశీధర్ మాట్లాడుతూ ఈనెల 27 నుంచి 30 వ తారీఖు వరకు జమ్మూ అండ్ కాశ్మీర్ నందు జరగబోయే సబ్ జూనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ కి మహంకాళి జస్వంత్ ఎంపికవడం గర్వకారణం అని అభినందించారు ఇలాంటి మరెన్నో జాతీయ అంతర్జాతీయ టోర్నీలో రాణించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సంఘం ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి, శేషి రెడ్డి మరియు కోచ్ నాగర్జున నంది అకాడమీ ప్లేయర్స్ జస్వంత్ ను అభినందించారు.

పైపులైన్ల మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలి

నగరపాలక మేయర్ బి.వై. రామయ్య

కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో.....నగరంలో పైపులైన్లు మరమత్తులకు గురైనప్పుడు వాటి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ మేయర్ బి.వై. రామయ్య, సంబంధింత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఐదు రహదారుల కూడలిలో జరుగుతున్న పైపులైన్ మరమ్మత్తు పనులను మేయర్ పరిశీలించారు. విఠల్ నగర్, విద్యానగర్, గాంధీ నగర్, మేదం కాంపౌండ్, నంద్యాల గేటు, తదితర ప్రాంతాలకు సంబంధించిన తాగునీటి పైపులైన్ గత రెండు రోజుల క్రితం మరమ్మత్తులకు గురైంది. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలకు తాగునీటి సరఫరా అంతరాయం ఏర్పడగా, శుక్రవారం సమస్య ప్రదేశాన్ని గుర్తించి, మరమ్మత్తు పనులను అధికారులు, సిబ్బంది పూర్తి చేశారు. ప్రజలకు తాగునీటి సరఫరా అంతరాయం కలగకుండా, దృష్టికి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తూ ఉండాలని సూచించారు. ఇందులో జాప్యం తగదని, మరమత్తు పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని మేయర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఈఈ మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ కు వచ్చే అర్జీల ను రిజిస్ట్రేషన్ చేసి మ్యాపింగ్ చేయడంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి.

జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ

కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో....ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీలను రిజిస్ట్రేషన్ చేసి మ్యాపింగ్ చేయడంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ రిజిస్ట్రేషన్ ఆపరేటర్లను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్" కు వచ్చే అర్జీల తప్పులు లేకుండా రిజిస్ట్రేషన్ చేసి మ్యాపింగ్ చేసేలా కంప్యూటర్ ఆపరేటర్లకు జిల్లా రెవెన్యూ అధికారి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్"కు వచ్చే దరఖాస్తులకు తప్పులు లేకుండా రిజిస్ట్రేషన్ చేసి మ్యాపింగ్ చేయు విధానంపై కంప్యూటర్ ఆపరేటర్లకు ఈరోజు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వచ్చిన దరఖాస్తులను కంప్యూటర్ నందు తప్పులు లేకుండా రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత వచ్చిన అర్జీ ఏ డిపార్ట్మెంట్ సంబంధించినదని తెలుసుకొని ఆ డిపార్ట్మెంట్ వారికి పంపించేలా మ్యాపింగ్ చేయాలన్నారు. ఇలా చేయడం వల్ల సమయం వృధా కాకుండా నిర్ణీత సమయంలోనే అర్జీదారునికి సమస్య పరిష్కరించవచ్చన్నారు. వచ్చిన అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా తీసుకోవాల్సిన చర్యలపై కంప్యూటర్ ఆపరేటర్లకు, అవగాహన కల్పించడంతో పాటు పిజిఆర్ఎస్ లో అప్లోడ్ చేసిన తప్పుడు ఎండార్స్మెంట్స్ పై పిజిఆర్ఎస్ ,కెఆర్సిసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చారు. సమావేశంలో కెఆర్సిసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగ ప్రసన్న లక్ష్మి, జిల్లా స్థాయి అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

నందికొట్కూరు నవంబర్ 8పల్లె వెలుగు న్యూస్ మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ నందు శుక్రవారం సుగులూరు భాస్కర్ కుమారుడు సతీష్ వివాహ రిసెప్షన్ కు నియోజవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ వేడుకల్లో టిడిపి నాయకులు మండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి, పలుచాని మహేశ్వర్ రెడ్డి. నిమ్మకాయల మోహన్, ఎస్ ఎండి జమీల్, కళాకర్, రసూల్ ఖాన్, బోల్లెద్దుల రాజన్న, మహిళా నాయకురాలు డాక్టర్ వనజ, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు ప్రభు కుమార్, నాయకులు ప్రేమ్ కుమార్, ప్రవీణ్ రగడ,చిన్న వంశీ, గుండెపోగు కళ్యాణ్ మరియు టిడిపి కార్యకర్తలు సుగులూరు భాస్కర్ కుటుంబ బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గిరిజన దినసరి ఉద్యోగుల ఆకలి కేకలు

-ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్

విజయవాడ . నవంబర్ 08 . పల్లె వెలుగు న్యూస్ రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న దినసరి ఉద్యోగుల అతి తక్కువ జీతంతో ఆకలి కేకలు పెడుతూ విధులను నిర్వహిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు.శుక్రవారం విజయవాడ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలో అడిషనల్ డైరెక్టర్ బి మల్లికార్జున్ రెడ్డి గారిని కలిసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ

రాష్ట్రంలో ఉన్న ఆశ్రమ పాఠశాలలో వందల మంది దినసరి ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారని, కేవలం 4,500 రూపాయలతో చాలీచాలని జీతంతో అర్థాకిలతో దినసరి కూలీలుగా పని చేస్తూ ఉన్నారు. గత ప్రభుత్వంలో ఔట్సోర్సింగ్ కలుపుతూ జీవోను విడుదల చేశారని ఆ జీవో ఇంతవరకు అమలు చేయకుండా కేవలం 4500 రూపాయలు మాత్రమే వేతనం ఇస్తున్నారు అది కూడా నెల నెలకు ఇవ్వకుండా సంవత్సరానికోసారి వేతనం చెల్లిస్తున్నారు. వెంటనే ఆ జీవోను అమలు చేసి ఔట్సోర్సింగ్ కలిపి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.ఈ ఉద్యోగులకు ఇస్తున్న కొద్దిపాటి విత్తనాలు కూడా సకాలంలో చెల్లించకపోవడంతో దినసరి ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. దీంతో ఉద్యోగులు కుటుంబాలను పోషించుకోలేక అర్థాకలితో అలమటిస్తున్నారని అన్నారు. కాంటాక్ట్ బేసిక్ పై పని చేస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, అదేవిధంగా ఔట్సోర్సింగ్ చేసిన జీవోను అమలు చేయాలని అడిషనల్ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి తో రాజు నాయక్ తెలిపారు

భవాని మాల, శివ స్వామి మాల దుస్తులు పంపిణీ

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 08 . పల్లె వెలుగు న్యూస్ నంద్యాల చింతలపల్లె వాసు ఆధ్వర్యంలో బైటి పేట, పెద్ద బండ, రోజా కుంట, తమడపల్లె కు చెందిన సరస్వతమ్మ, ప్రసాద్, సురేష్, హరి, అంజి లకు భవాని మాల, శివ స్వామి మాల దుస్తులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చింతలపల్లె వాసు మాట్లాడుతూ మాట్లాడుతూ హైదరాబాద్ కి చెందిన వెంకట భూషణం (రియల్ ఎస్టేట్), గోపి (ఆంధ్ర ఫ్రేమ్ వర్క్స్), ప్రసాద్ రెడ్డి (నంది ఫర్నిచర్స్), పర్ణిక, ఆశ్రిత్ సాయి, లక్ష్మీ ప్రసన్న, మధు కుమార్ (తిరుపతి మున్సిపల్ అధికారి)

దుస్తుల కు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా. అశ్విని కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దేశ భక్తి, దైవ భక్తి ఉండాలని తెలిపారు.

నేషనల్ హైవే అక్రమణ కు స్మశాన వాటిక గురికాకుండా చూడాలని ఎమ్మెల్యే కు వినతి.

నందికొట్కూర్ నవంబర్ 8 పల్లె వెలుగు న్యూస్ జూపాడు బంగ్లా మండల పరిధిలోని కృష్ణారావుపేట ముస్లిం దూదేకుల ప్రజలకు సంబంధించిన స్మశాన వాటిక నేషనల్ హైవే ఆక్రమణకు గురికాకుండా చూడాలని సిపిఐ పార్టీ జిల్లా నాయకులు రమేష్ బాబు ఆధ్వర్యంలో మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య కు ముస్లిం మైనార్టీ ప్రజలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ముస్లిం మైనార్టీ స్మశాన వాటిక ప్రజల అభిప్రాయం తీసుకోకుండా దాని వెంట నేషనల్ హైవే అధికారులు సాగునీటి కాలువ తవ్వడానికి సిద్ధపడటం వల్ల 20 సెంట్లు స్మశాన వాటిక స్థలం పోతుందని ముస్లిం మైనార్టీ ప్రజలు ఎమ్మెల్యే ముందు వాపోయారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ స్వాములు, సిపిఐ మండల నాయకులు పుల్లయ్య, గ్రామ మైనార్టీ నాయకులు సైపుద్దీన్, ముర్తుజవాలి, భాష తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి దేవి విగ్రహం ధ్వంసం



పాములపాడు నవంబర్ పల్లె వెలుగు న్యూస పాములపాడు మండల కేంద్రంలోని పాములపాడు గ్రామ బయట మిట్ట కందల గ్రామానికి వెళ్లే దారిలో గల పొలిమేర చౌడేశ్వరి దేవి విగ్రహాన్ని బుధవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు గురువారం ఉదయం ఆలయానికి వెళ్లిన భక్తులు గుర్తించి గ్రామ పెద్దలకు సమాచారం అందించారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ చౌడేశ్వరి దేవాలయం పురాతనమైన ఆలయం అని ఇంతవరకు ఎప్పుడు ఇలాంటి సంఘటన జరగలేదని అమ్మవారి విగ్రహానికి ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని భక్తులు కోరారు

గుంతలు పూడ్చండి సారు

కొత్తపల్లి: నవంబర్ 8పల్లె వెలుగు న్యూస్) మండల కేంద్రంనుంచి ఆత్మకూరు పోయే రహదారిపై బావాపురం గ్రామంలో ఏర్పడిన గుంతలను పూడ్చండి సారు అని గ్రామస్థులు తిరుపాల రెడ్డి, రమణారెడ్డి, రంగారెడ్డిలు శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లి నుంచి బావాపురం మీదుగా ఆత్మకూరు వెళ్లే రహదారిపై రెండు నెలలుగా మురుగునీరు, వర్షపునీరు పారుతూ పెద్ద,పెద్ద గుంతలు ఏర్పడ్డాయన్నారు. దీంతో వచ్చిపోయే వాహనదారులకు, ప్రయాణికులు నిత్యం తిరుగుతూ తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ప్రతి రోజు మండల అధికారులు ఇదే గుంతల రోడ్డుపై విధులకు వెలుతున్న పట్టినట్లుగా, చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యం వీడి గుంతలు పూడ్చాలని కోరుతున్నారు. ఎన్నో సార్లు అదికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితంలేకుండా పోయిందని బాధను వెల్లబుచ్చారు. ఎంతో మంది ద్వీచక్ర వాహనదారులు ఈ గుంతలలో క్రిందపడి దెబ్బలపాలైన సంఘటనలు లేకపోలేదు. త్వరగా అధికారలు స్పందించకపోతే ఏవైన ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదని, రోడ్డుకు మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

భవన నిర్మాణ సంక్షేమ చట్టాన్ని పునరుద్ధించాలి ఏఐటీయూసీ

ఉచిత ఇసుక పాలసీని సక్రమంగా అమలు చేయాలి

నవంబర్ 11న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు

జరిగే ధర్నాను జయప్రదం చేయండి:

కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో………రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికుల సమస్యను పరిష్కరించాలని ఈనెల 11న ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునేప్ప పిలుపునిచ్చారు భవననిర్మాణ కార్మిక సంఘం సమావేశం ఏఐటీయూసీ కార్యాలయంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగమద్దయ్య అధ్యక్షతన జరిగినది ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు రావలసిన పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ ని వెంటనే విడుదల చేసి ఉచిత ఇసుక పాలసీని సక్రమంగా అమలు చేయాలని జీవో నెంబర్ 17 రద్దు చేయాలని భవాని నిర్మాణ కార్మికులు అప్లై చేసుకున్న వారంకి గుర్తింపు కార్డు ఇవ్వాలని కార్మికులకు 55 సంవత్సరాలు వయసు పైబడిన వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ . చేశారు. భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి బీసీ రహిమాన్ మాట్లాడుతూ

రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి పెనం పై నుండి పొయ్యిలో పడినట్లుగా చందగా ఉన్నదిఅన్నారు . గత జగన్ ప్రభుత్వం జీవో నెంబర్ 17 తీసుకొచ్చి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో ఉన్న డబ్బులు మొత్తం రాష్ట్ర ప్రభుత్వం ఆయా పథకాల కి వాడుకుందరని కార్మికుల ఆవేదన వ్యక్తం చేశారుచట్టం 1996 అడ్డం పెట్టుకొని వెల్ఫేర్ బోర్డు పేరుతో నిర్మాణ యాజమానులు.ప్రభుత్వ సంస్థలు నుండి 450.కోట్లు రూపాయలు వసూలు చేసుకున్నజగన్ సొంత ప్రయోజనాలకు వాడుకున్నారుతప్ప కార్మికులకు ఒక రూపాయి కూడా ఆర్థిక సహాయం చేయలేదున్నారు.

ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం గెలిస్తే ఉచిత ఇసుక పాలసీని అమలు చేసి అందరికీ ఇసుక ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు సంక్షేమ బోర్డును పునఃప్రారంభించి భవన నిర్మాణ కార్మికుల ఆదుకుంటామని నేడు ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సంతకం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఫైల్ మీద పెడతామని చెప్పిన నేతలు అధికారంలోకి రాగానే అవన్నీ మరిచిపోయి చంద్రబాబు ప్రభుత్వం వచ్చి నెలలు గడుస్తున్నా 50 లక్షల మంది కార్మిక ప్రయోజనాల కోసం ఏర్పడిన సంక్షేమ బోర్డు నిధులు, విధులు, వినియోగం పై చర్చించి చర్యలు తీసుకోకపోవడం అత్యంత దుర్మార్గంఅని.కొత్త ఇసుక పాలసీని పెట్టి . అందరికీ ఇసుక ఉచితమే అంటూ ప్రకటించి . ఆచరణలో చూసినప్పుడు ఇసుక ఉచితంగా రావడం లేదున్నారు.ప్రభుత్వం తక్షణమే సంక్షేమ బోర్డు పునరుద్దరణ చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ డిప్యూటీ సెక్రెటరీ రామాంజనేయులు భవన్ నిర్మాణ కార్మిక సంఘం నగర కార్యదర్శి నల్లన్న భవన నిర్మాణ కార్మికులు ఆనంద్,ఇర్మియ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికై కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టే ధర్నాను జయప్రదం చేయండి.

నందికొట్కూరు /మిడ్తూరు నవంబర్ 8పల్లె వెలుగు న్యూస్ రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ 11వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టే ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో కార్మికులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వి రఘురామమూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం మిడుతూరు మండల పరిధిలోని నాగలూటి, పైపాలెం, కడుమూరు గ్రామాలలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రఘురాం మూర్తి పర్యటించారు. ఆయా గ్రామాలలో భవన కార్మికులతో సమావేశమై కార్మికుల సంక్షేమం కోసం, సమస్యల పరిష్కారానికై కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రఘురామమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన కార్మిక ప్రయోజనాల కోసం ఏర్పడిన సంక్షేమ బోర్డు నిధులు, వినియోగంపై చర్చించి చర్యలు తీసుకోకపోవడం కార్మికుల సంక్షేమం పట్ల ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడమేనని ఆయన విమర్శించారు. తక్షణమే కార్మికులకు సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలని వారు డిమాండ్ చేశారు. నాడు చంద్రబాబు నాయుడు తాము అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఫైల్ పై సంతకం చేస్తానని చెప్పిన మాట నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు మరియు కార్మికులు అబ్దుల్ సుభాన్, సత్య రాజ్, అంకన్న, అబ్దుల్ వకీల్, గఫూర్, నియాన్, గఫర్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఘనంగా అంతర్జాతీయ రేడియాలజి దినోత్సవ కార్యక్రమం.

ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు

కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో…..

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని వైద్యులు మరియు వైద్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆసుపత్రిలో ఒకప్పుడు ఎక్సరే మరియు స్కానింగ్ కోసం మరుసటి రోజు రిపోర్టులు వచ్చేటివి అలాంటి పరిస్థితికి ఇప్పుడు స్వస్తి పలికారు అంతరం పేషంట్లకు ఇబ్బంది కలగకుండా ఎక్సరే మరియు స్కానింగ్ తీసిన ఒక వన్ అవర్ వ్యవధిలోనే ఫిలిమ్స్ మరియు రిపోర్ట్స్ అందజేస్తున్నాము దీని ద్వారా పేషెంట్లకు తత్వరా ట్రీట్మెంట్ అందనున్నట్లు తెలిపారు.

రేడియాలజీ విభాగానికి అత్యాధునిక టెక్నాలజీ కల యంత్రాలు అందుబాటులో ఉన్నాయి రేడియాలజీ విభాగానికి ఎలాంటి సాయ సహకారాలు కావాలన్న వారికి చేయడానికి సిద్ధమేని తెలిపారు అనంతరం ఈ ఆసుపత్రిని అభివృద్ధి చేయడానికి మరింతగా కృషి చేయనున్నట్లు తెలిపారు.రేడియాలజీ సిబ్బంది మరింత బాగా కష్టపడి ఆసుపత్రికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమానికి కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్, డా.చిట్టి నరసమ్మ, రేడియాలజీ హెచ్ ఓ డి, డా.రాధా రాణి, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఒ, డా.హేమనలిని, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నగాంజన్, రేడియాలజీ విభాగపు వైద్యులు, డా.హరినాథ్, మరియు టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, తెలిపారు.

విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం

-శాస్త్రీయ విద్యా సాధనకై పోరాడండి

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 08 .పల్లె వెలుగు న్యూస్):శాస్త్రీయ విద్య సాధనకై, సమసమాజ స్థాపనే ధ్యేయంగా, ఆధిపత్య, అనువాద, విద్యకాషాయికరణను వ్యతిరేకించాలని పిడిఎస్యూ

విద్యార్థి అమరవీరుల వర్ధంతి సభను నంద్యాల పట్టణంలో భవన విజయం జూనియర్ కళాశాలలో పిడిఎస్యూ పట్టణ నాయకులు గోపాల్ అధ్యక్షత జరిగింది.ఈ సభకు పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు షైక్ షాహీద్, జిల్లా నాయకులు మధు కిరణ్ మాట్లాడుతూ విద్యాలయాల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించుటకై, సమాజంలో ఉన్న అసమానతలు తొలగిపోవాలని, సమ సమాజ స్థాపనకై అసువులు బాసిన విద్యార్థి అమరవీరులు కామ్రేడ్ జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి,చేరాలు, కోలాశంకర్ అని కొనియాడారు. ఉస్మానియా యూనివర్సిటీలో ప్రగతిశీల విద్యార్థి సంఘాన్ని ఏర్పాటు చేసిన కామ్రేడ్ జార్జిరెడ్డి మరణానంతరం జార్జిరెడ్డి వారసులుగా, పిడిఎస్యూ స్థాపకుడు జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ అని తెలిపారు. విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో ప్రైవేటు,కార్పొరేట్ విద్య వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దోపిడి, పీడన లేని సమాజానికై, కుల,మత,లింగ భేదాలు లేని సమాజానికై ఉద్యమించాలన్నారు. విద్య, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో, కళాశాలల్లో, యూనివర్సిటీలో, వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారంగా కావాలంటే పోరాటమే మార్గమన్నారు. స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్స్, ఫెలోషిప్స్ రావాలంటే అమరవీరుల స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ పట్టణ నాయకులువేణు,మధు,హరి,వంశీ,కృష్ణ తో పాటు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయుర్వేదంలో దీర్ఘకాలిక రోగాలకు అందుబాటులో మందులు

-ఆయుర్వేదవైద్యాధికారిని

పాములపాడు నవంబర్ 8 పల్లె వెలుగు న్యూస్ ఆయుర్వేదంలో దీర్ఘకాలిక రోగాలకు ఉపశమనమునకు మందులు ఉన్నాయని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారిణి డాక్టర్ డి.సావిత్రి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ డి.సావిత్రి మాట్లాడుతూ ఈ ఆయుర్వేదం అనేది చాలా పురాతనమైన వైద్యం అని, ఇందులో అనుభవం ఉన్న వైద్యులు ఉండి మరియు నాణ్యత కలిగిన మందుల లభ్యమైతే, శస్త్ర చికిత్స అవసరంలేని రోగములన్నింటికి కూడా నయం చేయవచ్చునన్నారు. మన పాములపాడు ఆయుర్వేద వైద్యశాలకు మండలంలోని ప్రజలే కాకుండా, ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఇతర ప్రాంతాల నుండి కూడా రోగులు చాలామంది వస్తున్నారని, వాళ్ళందరూ కూడా ఆయుర్వేద మందులను వాడి, వారి రోగాలు నయం చేసుకొని, ఆరోగ్య సూత్రాలు పాటిస్తున్నారన్నారు. ఇక్కడ వైద్య సేవలతో పాటు, ఇద్దరు యోగ మాస్టర్లచే వెల్నెస్ సెంటర్ ను కూడా ప్రజల కోసం నిర్వహిస్తున్నామన్నారు. ఆయుర్వేదము నందు చెప్పబడిన ఆహార, విహార, పత్య, యోగ విధానంతో ద్వారా ఆరోగ్యమును కాపాడుకొని సుఖంగా జీవించవచ్చు అన్నారు. ఎటువంటి కండరాల నొప్పులకైన కూడా ఆయిల్ తో పాటు, ఇన్ఫ్రా రెడ్ బల్బ్ ద్వారా తగ్గిస్తున్నామన్నారు. గతంలో ఆయుర్వేద మందుల కోసం చాలా ఇబ్బంది పడే వారమని, ఇప్పుడు వైద్యశాలలను ఆధునికరణ చేసి , మందులు కూడా ప్రభుత్వం పంపిణీ చేస్తున్నదని అన్నారు. మా హాస్పిటల్ లో చర్మ రోగాలకు, కాలేయ రోగములకు, మూత్ర రోగములకు, స్త్రీ రోగములకు, బాలింతల వ్యాధులకు, మలబద్ధకమునకు తగిన మందులు ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా,మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల కాంపౌండర్ ఎస్.మహబూబ్ బాషా, వైద్య సిబ్బంది ఎం.రవి, తదితరులు పాల్గొనడం జరిగింది.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీశైలం పర్యటన సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు

శ్రీశైలం/నంద్యాల ప్రతినిధి. నవంబర్ 08 . వెలుగు న్యూస్):ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 09-11-2024 తేదీన నంద్యాల జిల్లా శ్రీశైలంలో పర్యటించనున్న సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ,నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ట్రయల్ రన్ లో భాగంగా శ్రీశైలం పాతాళగంగ బోటింగ్ పాయింట్ లో సేఫ్ గా నీటిపై ల్యాండ్ అయిన సీప్లేన్... పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, సీఎం కార్యక్రమాల కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు జెసి విష్ణు చరణ్, ఏఎసెల్ బృంద అధికారులు తదితరులు పాల్గొన్నారు.నంద్యాల జిల్లా ఎస్పీ ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాలను స్వయంగా పర్యటించి తీసుకోవలసిన భద్రత చర్యల గురించి సంబంధిత అధికారులకు సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.ముఖ్యమంత్రి శ్రీశైలం చేరుకున్నప్పటి నుండి అనగా శ్రీశైలం నందు సీ ప్లేన్ ల్యాండ్ అయ్యే ప్రదేశం (పాతాళగంగ బోటింగ్ ప్రదేశం) నుండి భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దర్శించుకుని తిరిగి వెళ్లే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుమారు 523 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో మరియు 10 స్పెషల్ పార్టీ బృందాలు 04 గ్రేహౌండ్స్ బృందాలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది.ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాలను వివిధ సెక్టర్లుగా విభజించి ప్రతి సెక్టార్ కు ఇన్స్పెక్టర్ స్థాయి అధికారిని ఆపై డి.ఎస్.పి స్థాయి అధికారులు నియమించడం జరిగింది. సీఎం

పర్యటించే ప్రాంతాలలో 34 మంది టీం ల సహాయంతో లు,ఇతర పూర్తి పరికరాలతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. పాతాళగంగ, శ్రీశైలం డ్యాం పరిసర ప్రాంతాల్లో 04 గ్రేహౌండ్స్ మరియు 10 స్పెషల్ పార్టీ బలగాలతో శ్రీశైలం అడవులన్నింటిని జల్లెడ పట్టడం జరిగింది.

ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజలను విజ్ఞప్తి చేసిన నగరపాలక కమిషనర్, ఈఆర్ఓ ఎస్.రవీంద్ర బాబు

9,10వ తేదీల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక క్యాంపులు

ఓటు నమోదు, సవరణలు, తొలగింపునకు అవకాశం

బిఎల్వోలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

కర్నూలుపల్లె వెలుగు న్యూస్ బ్యూరో........కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ సమ్మరీ రివిజన్-2025 కార్యక్రమంలో భాగంగా 9, 10 తేదీ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమిషనర్, కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.రవీంద్ర బాబు తెలిపారు. శుక్రవారం ఆయన నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో, కౌన్సిల్ హాలులో బిఎల్వోలతో వేర్వేరుగా సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమానికి అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. 9, 10వ తేదీల్లో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, రెండు రోజుల పాటు బిఎల్వోలు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు నమోదు (ఫారం-6), ఓటు తొలగింపు (ఫారం-7), వివరాల మార్పునకు (ఫారం-8) దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. అనంతరం కమిషనర్ బిఎల్ఓలతో మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బిఎల్వోలు రెండు రోజుల పాటు అందుబాటులో ఉండాలని, ఎటువంటి పొరపాట్లు లేకుండా దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. వచ్చే ఏడాది

జనవరి 1 నాటికి 18 ఏళ్ళు నిండే ప్రతి ఒక్కరూ అర్హులని, జాబితాలో సవరణలు, ఓటు తొలగింపులకు సంబంధింత దరఖాస్తులు స్వీకరించాలని పేర్కొన్నారు.

ాఈ సదవకాశాన్ని ప్రజలు తమ పోలింగ్ వద్దకు వెళ్ళి సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్, ఈఆర్ఓ ఎస్.రవీంద్ర బాబు కోరారు. కార్యక్రమంలో ఏఈఆర్ఓ, తహశీల్దార్ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్లు సుబ్బన్న, మంజూర్ బాష, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు పెద్ద ఎత్తున మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి

ద్వాక్రా బజార్ లో అన్ని ఉత్పత్తులు లభించే విధంగా మరింత అభివృద్ధి చేయాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, పల్లె వెలుగు న్యూస్ బ్యూరో.........జిల్లాలోని స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు పెద్ద ఎత్తున మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.

శుక్రవారం స్థానిక సి.క్యాంప్ లో ఏర్పాటు చేసిన మహిళా మార్ట్, జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ద్వాక్రా బజార్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహిళా మార్ట్ లో చేస్తున్న విక్రయాలు చేస్తున్న వస్తువులను పరిశీలించారు..ఎంత మేరకు విక్రయాలు జరుగుతున్నాయి అని మహిళలను అడిగి తెలుసుకున్నారు.. మార్ట్ ను మరింత అభివృద్ధి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం ద్వాక్రా బజార్ లో విక్రయిస్తున్న డోర్ మాట్స్,జీన్స్ ప్యాంట్స్, స్వయం సహాయ సంఘాల మహిళలు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. అక్కడే విక్రయిస్తున్న జీన్స్ ప్యాంట్స్ తయారీ గురించి అడిగి తెలుసుకున్నారు. జీన్స్ ప్యాంట్లు విక్రయిస్తున్నట్లు వినియోగదారులకు తెలిసేలా ఆకర్షణీయంగా డిస్ప్లేచేయాలని సూచించారు.. . జిల్లాలో స్వయం సహాయక సంఘాలు తయారుచేసే అన్ని ఉత్పత్తుల తో ద్వాక్రా బజార్ ను మరింత అభివృద్ధి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

జిల్లాలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు పెద్ద ఎత్తున మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని

కలెక్టర్ డిఆర్డిఏ పిడిని ఆదేశించారు.. పెద్ద పెద్ద మార్టులు, షాపులతో టై అప్ చేసి మార్కెటింగ్ లింకేజి డెవలప్ చేయాలని సూచించారు.. మహిళలు తయారుచేసిన ఉత్పత్తులతో ఒక ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి,డిఆర్డిఏ పిడి నాగశివ లీల తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టీం విద్యార్థులకు టీ షర్టు పంపిణీ

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 8 పల్లె వెలుగు న్యూస్ వై పి పి ఎం ప్రభుత్వ పాఠశాల, మరియు జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల విద్యార్థులకు పీసీ .రెడ్డి చారిటబుల్ ట్రస్టు హైదరాబాద్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ టీం విద్యార్థులకు టీ షర్టులు

లను అందజేశారు .ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ ప్రభుత్వ పాఠశాల మరియు కళాశాలలో తాము చదివే రోజుల్లోవిద్యార్థులమందరము నాడు గుడిసెలు లో క్లాసులు ఉండేవని అందరమూక్రింద కూర్చుని చదువును అభ్యసించామన్నారు తాము చదువు కున్న కాలంలో గురువులంటే అంటే భయము భక్తి ఉండేదని గురువులకు చాలా భయపడే వాళ్ళము గురువులు కూడా విద్యార్థుల పట్ల సొంత పిల్లల వలె చూసుకునేవారని, నేడు విద్యార్థులకు భయం లేదు భక్తి లేదు.. నాడు వారు చెప్పిన చదువు చదివి ఉన్నత చదువులు చదివి నేడు స్థిరపడినట్లు తాము చదివిన స్కూలుకు కొంతలో కొంతైనా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినులకు కూడా సహాయ సహకారాలు అందజేస్తున్నాము..మా తోటి స్నేహితులు మిత్రులు స్నేహితులు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని చేయడం గత జ్ఞాపకాలు అన్ని గుర్తుకొస్తున్నాయఅన్నారు ఇలా చేయడం సంతోషంగా ఉందన్నారు . ఈ కార్యక్రమంలో

తన తోటి మిత్రులు మరియు విశ్రాంతి

ప్రిన్సిపాల్ లక్ష్మి రెడ్డి , డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్

డా గంగన్న, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మదు శేఖర్, హెడ్మాస్టర్ వీర రాఘవయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఉల్లాస్ అందరికీ అక్షరాస్యత శిక్షణ కార్యక్రమం

ఎంపీడీవో నాగ శేషాచలం రెడ్డి

కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో.....శుక్రవారం ఘనంగా ఉల్లాస్ అందరికీ అక్షరాస్యత శిక్షణలో భాగంగా కల్లూరు మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన వాలంటరీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో నాగ శేషాచలం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఎంపిక కాబడిన ఈ వీటీలు గ్రామాల్లోని నిరక్షరాస్యత మహిళలకు చదవడం రాయడం మరియు ఆర్థిక అక్షరాస్యత మీద శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. రాబోయే ఆరు నెలల్లో గ్రామీణ స్థాయిలో ఉండే మహిళలకు సంపూర్ణ అక్షరాస్యతను అందించే ఉద్దేశంతో వయోజన విద్య మరియు సెర్ప్ (గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ) డిపార్ట్మెంట్లు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

ఈ కార్యక్రమంలోఉల్లాస్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు ఎంపీడీవో , ఈ ఓ ఆర్ డి, ఏపీఎం , సీసీలు వివో ఏలు మరియు గ్రామస్థాయిలో పనిచేయబోయే వాలంటరీ టీచర్లు పాల్గొన్నారు.

ULLAS PROGRAMME
UNDERSTANDING LEARNING FOR ALL IN SOCIETY

ఎన్ఎస్ఆర్ ప్లాటినమ్ హోటల్ ను ప్రారంభించిన మంత్రి ఫరూక్ ,ఎంపీ బైరెడ్డి శబరి

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 08 .పల్లె వెలుగు న్యూస్ నంద్యాల స్థానిక పద్మావతి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఆర్ ప్లాటినమ్ సల్ట్స్ హోటల్ అధినేత నిచ్చెనమెట్ల సుబ్బరామయ్య , కాకుమని కృష్ణ ఆదిత్య , కాకుమని నాగరిక ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని నాయుడు కుండ బిర్యాని పైన ఏర్పాటుచేసిన ఎన్ఎస్ఆర్ ప్లాటినమ్ సల్ట్స్ హోటల్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్య కర్తల తదితరులు పాల్గొన్నారు.

తానా సేవలు నంద్యాల జిల్లా వ్యాప్తంగా విస్తరించాలి

- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 08 . పల్లె వెలుగు న్యూస్ అమెరికా దేశంలోని ఉత్తర అమెరికా తెలుగు సంఘం సేవా కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల జిల్లా వ్యాప్తంగా విస్తరించాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. శుక్రవారం ఆళ్లగడ్డ నియోజకవర్గం శిరివెళ్ల మండలం గుంప్రమానుదిన్నే మజారా రాజానగరం గ్రామంలో తానా సంఘం అధ్యక్షులు శృంగవరం నిరంజన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఎన్ ఆర్ ఐ ల సేవలు వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి ఎంతో అవసరం అన్నారు. మారుమూల గ్రామం రాజానగరంలో జన్మించి అమెరికా దేశంలోని ఉత్తర అమెరికా తెలుగు సంఘం అధ్యక్షులుగా కొనసాగుతున్న శృంగవరం నిరంజన్ ధన్యుడని, ఆయన ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా వ్యాప్తంగా తానా సేవా కార్యక్రమాలు విస్తరించాలని అందుకు ఎంపీ గా తన సంపూర్ణ సహాయ సహకారం ఉంటుందని బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. తానా అధ్యక్షులు నిరంజన్ సహకారంతో రాజానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 100 మంది విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు, 50 మంది గ్రామ మహిళలకు ఉపాధి కోసం కుట్టు మిషన్లు పంపిణి చేయడం అభినందనీయం అన్నారు. ఈ తానా సేవలు ఇంకా విస్తరించి నంద్యాల జిల్లాలో పేదరిక నిర్మూలనకు పాటుపడాలని ఎంపీ శబరి కోరారు. తానా అధ్యక్షులు శృంగవరం నిరంజన్ ను గ్రామస్థులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, శిరివెళ్ల మాజీ యం పి పి శ్రీకాంత్ రెడ్డి, మాజీ విఆర్వో మోహన్ రెడ్డి, నంద్యాల టీడీపీ నాయకులు నరహరి విశ్వనాథ్ రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల

గెస్ట్ లెక్చర్ ప్రొగ్రామ్

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 08 . పల్లె వెలుగు న్యూస్ నంద్యాల శాంతిరామ్ కళాశాలల ప్రాంగణంలో డాటసైన్స్ డిపార్ట్మెంట్ ఇవెంట్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా సేల్స్ ఫోర్స్ సిఆరాయం సాఫ్ట్వేర్ పైన గెస్ట్ లెక్చర్ నిర్వహించడం జరిగినది. యమ్. నాగేంద్ర, సిఇవో రెమ్ప్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ వక్తగా వ్యవహరించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం.వి.సుబ్రమణ్యం ఈ సంధర్భంగా ఎవిధ రంగాలలో డాటైసైన్స్ యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు.విభాగాధిపతి యన్. రామాదేవి, డాట క్లాలర్స్ క్లబ్ ఆవశ్యకతను విద్యార్థులతో పంచుకున్నారు.

సియస్సీ విభాగాధిపతి డాక్టర్ యన్. యం.డి. ఫరూక్ మాట్లాడుతూ డాటసైనులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స యొక్క సమ్మేలితం ఆవశ్యకతను తెలియ జేసారు.ఏవియంయత విభాగాధిపతి డెవిడ్ సుకీర్తి విద్యార్థులతో నూతన ఆవిష్కరణలను, సాంకేతికతను అందిపుచ్చుకోవా లన్నారు.

ఈ కార్యక్రమంనికి డాటసైన్స్ అధ్యాపకులు వెంకటేష్ , రేష్మా, సల్మా, చరణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Data Crawlers Club Event
08.11.2024
Seminar Hall, SREC
SANTHIRAM ENGINEERING COLLEGE
A GUEST LECTURE ON SALESFORCE CRM SOFTWARE
SREC

విద్యుత్ అంతరాయం

పల్లె వెలుగు న్యూస్ - వెలుగోడు వెలుగోడు విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి రేపు అనగా 9.11.2024 రెండవ శనివారం కావున మండల విద్యుత్ పరిధిలోని అన్ని సబ్ స్టేషన్ నందు మెయింటెనెన్స్ (రిపేర్) ఉన్నకారణంగా ఉదయం 9.00%ఖు ఎ% గంటల నుండి మధ్యాహ్నం 2.00 %జూఎ%గంటల వరకు అంతరాయం ఉండును కావున వెలుగోడు విద్యుత్. వినియోగదారులుఅందరూ

సహకరించాలని ప్రార్థన..

ఏ ఈ రవీంద్ర నాయక్
విద్యుత్ శాఖ అధికారి వెలుగోడు..

నంద్యాల అనస్థీషియా వైద్యుల సంఘం నూతన కార్యవర్గం

-అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ రవి కృష్ణ , డాక్టర్ మధుసూదన్ రెడ్డి

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 08 .పల్లె వెలుగు న్యూస్ భారతీయ అనస్థీషియా వైద్యుల జాతీయ సంఘానికి అనుబంధంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘంలో భాగంగా అనస్థీషియా వైద్యుల సంఘం నంద్యాల శాఖ నూతన కార్యవర్గాన్ని స్థానిక బాలాజీ కాంప్లెక్స్ లోని కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా నంద్యాలలో మూడు దశాబ్దాలకు పైగా అనస్థీషియా సేవలు అందిస్తున్న డాక్టర్ జి.రవి కృష్ణ, రెండు దశాబ్దాలకు పైగా అనస్థీషియా సేవలు అందిస్తున్న డాక్టర్ కాతా మధుసూదన రెడ్డి కార్యదర్శిగా,రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధిగా డాక్టర్ డి.నాగరాజా రెడ్డి, కోశాధికారిగా డాక్టర్ టి.నాగరాజు, ఉపాధ్యక్షులుగా డాక్టర్ వి.శేష ఫణి ,డాక్టర్. డి.మాధవి, సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్. ఆర్. మల్లీశ్వరి, డాక్టర్ ఎస్. మహబూబ్ బాషా,వైజ్ఞానిక కార్యక్రమాల సమన్వయకర్తగా డాక్టర్ కె.సంపత్ కుమార్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రేచల్ ప్రియాంక, డాక్టర్ శ్రీ లక్ష్మీ, డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ చెన్నకేశవ, డాక్టర్ చిరంజీవి, డాక్టర్ అనూష, డాక్టర్ కవిత, డాక్టర్ రవితేజ, డాక్టర్ శ్రీధర్ రెడ్డి డాక్టర్ ప్రదీప్ లతో నూతన కమిటీ ఏర్పడింది.

ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ శస్త్ర చికిత్సలలో అనస్థీషియా వైద్యుల పాత్ర చాలా కీలకమని, అనస్థీషియా రంగంలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులు, పరిశోధనలు అత్యంత క్లిష్టమైనటువంటి శస్త్ర చికిత్సలు చేయడానికి దోహదం చేశాయన్నారు. అంతేకాకుండా అనస్థీషియా వైద్యులు ఐసీయూ లలో అత్యవసర చికిత్స అందించడంలో ప్రధాన పాత్ర వహిస్తున్నారని తెలిపారు.నంద్యాల అనస్థీషియా వైద్యుల సంఘం తరపున అన్ని వర్గాల ప్రజలకు, విద్యార్థులకు బేసిక్ లైఫ్ సపోర్ట్ అంటే అకస్మాత్తుగా రోగి గృహ తప్పడం, గుండె, ఊపిరి ఆగిపోయిన సమయాలలో సత్వర చర్యలపై సి. పి. ఆర్.(గుండె, ఊపిరి తిరిగి పనిచేసేలా చేపట్టే చర్యలు) శిక్షణా తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి పౌరునికి ఈ శిక్షణ అవసరమన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అనుమతి లభిస్తే 2026వ సంవత్సరంలో నంద్యాలలో రాష్ట్రస్థాయి అనస్థీషియా వైద్యుల సదస్సు నిర్వహిస్తామని అన్నారు.

డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ నియామకాలు

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 08 .పల్లె వెలుగు న్యూస్ :నంద్యాల పట్టణం లోని శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో శనివారం తెలంగాణ రాష్ట్రం లోని కన్సర్టాక్ యూఎస్ ఆధారిత కంపెనీ ఉద్యోగ నియామక ప్రక్రియ జరుగుతుందని కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణ రెడ్డి ప్రకటించారు.కళాశాల ఛైర్మెన్ డాక్టర్ రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ లోని ప్రముఖ కంపెనీ కన్సర్టాక్ శనివారం డిగ్రీ చదువుతున్న డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ నియామకాలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. 2020 మరియు 2021 విద్యా సంవత్సరం లోని డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు నెలకు 14 వేల రూపాయలతో జీతం కల్పిస్తూ మరియు 2022 విద్యా సంవత్సరం డిగ్రీ చివరి సంవత్సరం చదువుతూ లాంగ్ టర్మ్ ఇంటర్న్షిప్ కోసం ఎదురు చూస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు నెలకు 14 వేల రూపాయలతో స్టయిఫండ్ అందిస్తూ ముందుకు రావడం జరిగిందని ఈ %ఖు% ఆకాశాన్ని అందరూ సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ ఇంటర్న్షిప్ మాత్రమే దొరుకుతున్న ఈ రోజుల్లో విద్యార్థులకు ఇంటర్న్షిప్ తో పాటు స్టైఫండ్ కూడా అందించడం విద్యార్థులకు మంచి అవకాశం అని కావున కళాశాల విధ్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో విద్యా సంస్థల ఛైర్మెన్ డాక్టర్ రామక్రిష్ణ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య తో పాటు విద్యా సంస్థల ఎస్టేట్ మేనేజర్ ప్రగతి గ మరియు పీజీ క్యాంపస్ ప్లేస్మెంట్ ఆఫీసర్ ఇంతియాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

శ్రీనగర్ కాలనీలోని కాలువలలో చెత్త తొలగింపు.

బేతంచెర్ల నవంబర్ 8పల్లె వెలుగు న్యూస్ బేతంచెర్ల పట్టణంలోని శ్రీనగర్ కాలనీ తదితర ప్రాంతాలలోని కాలువలలో ఉన్న చెత్త చెదారాన్ని శుక్రవారం నాడు బేతంచెర్ల నగర పంచాయతీ కమిషన్ర్ హరి ప్రసాద్ పారిశుధ్య కార్మికులతో కాలు వాలలో ఉన్న చెత్తను తీయించి,ట్రాక్టర్ల ద్వారా డంప్ యార్డుకు తరలించారు. కమిషన్ హరిప్రసాద్ ప్రజలతో మాట్లాడుతూ పట్టణాన్ని శుభ్రంగా ఉంచుటకు సహకరించాలని,చెత్త కాలువలలో వేయవద్దని, చెత్తను సేకరించు బండ్లలో రోజు వస్తున్న చెత్త బండిలో వేయాలని పారిశుధ్య కార్మికులకు, ప్రజలకు తెలిపారు బేతంచెర్ల పట్టణంను శుభ్రంగా ఉంచి ఎటువంటి రోగాలకు గురి కాకుండా, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని నగర పంచాయతీ సిబ్బందికి సూచించారు.

మాతృ మరణాలపై సమీక్ష సమావేశం

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.భాస్కర్

కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో.....జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్. %వా%.భాస్కర్ ఆద్వర్యం లో "మాతృ మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాము పరిధిలో సెప్టెంబర్ నెలలో సంభవించిన మాతృ మరణము పై సమీక్ష నిర్వహించినారు . క్షేత్ర స్థాయిలోని సిబ్బంది ఆశా, ఆరోగ్య కార్యకర్త మరియు వైద్యాధికారులు గర్భవతులలో తొందరగా ప్రమాదకర చిహ్నాలను గుర్తించి వారికి సరైన సమయంలో వైద్య సేవలు అందించినట్లయితే తల్లుల మరణాల శాతం తగ్గించవచ్చని కమిటీ నిర్ధారించింది. ప్రతి నెల 9 వ తేది జరుగు ప్రధానమంత్రి మాతృ వందన యోజన అనే కార్యక్రమాన్ని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో నిర్వహించాలని ఈ కార్యక్రమంలో గర్భవతులకు అన్ని చెకప్ లు చేసి మాత శిశు సంరక్షణ కార్డు నందు గుర్తించి వారికి అవసరమయిన వైద్యాన్ని అందించాలని ఒకవేళ ఆ గర్భవతులను హై రిస్క్ గా గుర్తించినట్లు అయితే ఆశా, ఆరోగ్య కార్యకర్త, పర్యవేక్షులతో ట్రాక్ చేసి ప్రభుత్వ సర్వ జన వైద్య శాలలో చికిత్స అందించినట్లయితే మాత శిశు మరణాలను తగ్గించవచ్చని, గర్భవతుల కుటుంబ సభ్యులు కూడా గర్భవతుల చికిత్స పై అవగాహన కల్పించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్. %వా%.భాస్కర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కర్నూలు గైనకాలజి %ూణ% డాక్టర్.సావిత్రి ,అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్.అమరనాథ్ ,డాక్టర్.వెంకట నారాయణ ,డాక్టర్.సుగుణశ్రీ.డాక్టర్.సుదీర్ కుమార్ .డాక్టర్.%ఎ%.శ్రీధర్ , కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ,డాక్టర్.శైలేష్ కుమార్, ,కోడుమూరు కొ-లోకేటెడ్ మదన్ శేఖర్ ,%ఞూనచీూ% ఇందిరా , %వూా%.హేమసుందరం ,డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి ,%ూనచీ% మీనాక్షి ,%వీూఎజూ% శ్రీనివాస మూర్తి గారు. క్షేత్ర స్థాయి పర్యవేక్షకులు,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి జిల్లాలో పర్యాటకానికి పెద్దపీటలి

AP MV 0060 MOTOR BOATS WATER TAXI

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత బుక్కపట్నం చెరువులో బోటింగ్ ప్రారంభించిన మంత్రి

త్వరలో గొల్లపల్లి రిజర్వాయర్ లోనూ బోటింగ్ సౌకర్యం

అనంతపురం చీఫ్ బ్యూరో నవంబర్ 8పల్లె వెలుగు న్యూస్ సత్యసాయి జిల్లాలో టూరిజానికి పెద్ద పీట వేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామంత్రి ఎస్.సవిత తెలిపారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం డవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన బుక్కపట్నం మండల కేంద్రంలో ఉన్న బుక్కపట్నం చెరువులో బోటింగ్ ను మంత్రి సవిత శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి, టీడీపీ నాయకులు, అధికారులతో కలిసి బుక్కపట్నం చెరువులో మంత్రి సవిత బోటింగ్ చేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు పర్యాటక రంగానికి కూడా పెద్దపీట వేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా సత్యసాయి జిల్లాలో పర్యాటక అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. జిల్లాలో లేపాక్షి, ప్రశాంతి నిలయం, తిమ్మమ్మ మర్రిమాను సహా ఎన్నో పర్యాటక ప్రాంతాలు ఉన్నాయన్నారు. రాయలసీమలో అతిపెద్ద చెరువు అయిన బుక్కపట్నం చెరువు కూడా సందర్శకులను విశేషంగాఆకట్టుకుంటోందన్నారు. ఈ నేపథ్యంలో మరింత మంది సందర్శకులను ఆకట్టుకునేలా బుక్కపట్నం చెరువులో బోటింగ్ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వంనిర్ణయించిందన్నారు. సాయి ఆక్వా బోటింగ్ ఆధ్వర్యంలో 14 సీట్ల కలిగిన బోటుతో పాటు 4 ఫెడరల్ బోట్లు, రిస్కీ బోటు ఒకటి నడుపుతున్నట్లు తెలిపారు. త్వరలో బుక్కపట్నం చెరువు వద్ద ఫుడ్ కోర్టు కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. సెలవు రోజుల్లో, పండగ దినాల్లో కుటుంబంతో బుక్కపట్నం చెరువులో బోటింగ్ చేస్తూ సేద దీరవొచ్చునని మంత్రి సవిత తెలిపారు.

త్వరలో గొల్లపల్లి రిజర్వాయర్ లోనూ బోటింగ్ సౌకర్యం

జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా పెనుకొండ మండలంలో ఉన్న గొల్లపల్లి రిజర్వాయర్ లనూ బోటింగ్ సదుపాయం కల్పించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఫుడ్ కోర్టుతో చిల్డ్రన్ పార్క్ కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. జిల్లాకు పెరుగుతున్న సందర్శకుల తాకిడి దృష్ట్యా లేపాక్షిలో వసతి కోసం రూమ్ ల సంఖ్య పెంచడంతో పాటు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించబోతున్నామన్నారు. ఈ నెల 23న సత్యసాయి బాబా జయంతిని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

ఆదోనిలో నేటికీ కుల వివక్షత

సత్యమేవ జయతే
ADONI REVENUE

ఒంటరిగా ఉన్న గిరిజన కుటుంబంపై ఓ వర్గం వారు దాడి

దీపావళి రోజున టపాసులు కాల్చొద్దు అన్నందుకు గిరిజన కుటుంబంపై మూకుమ్మడిగా దాడి

కేసు కట్టకుండా రాయబారిగా మారిన ఆదోని డివిజన్ ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యుడు ఎరుకుల రవి కుమార్

ఆదోని పట్టణంలో దళితులు గిరిజనులు నేటికీ కుల వివక్షతకు గురవుతున్నారు. పట్టణంలోని గణేష్ సర్కిల్లో నివాసముంటున్న ఎరుకుల రామన్న కుటుంబంపై ఓ సామాజిక వర్గం చెందిన వ్యక్తులు దీపావళి రోజున ముకుమ్మడిగా కుటుంబంపై దాడి ఘటనపై శుక్రవారం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ను కలిసి నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఆదోని పట్టణంలోని గణేష్ సర్కిల్ దగ్గర బుట్టలు మరియు సిల్వర్ సామాగ్రిలు అమ్ముకుంటు జీవనం కొనసాగిస్తున్న గిరిజన ఎరుకుల రామన్న కుటుంబంపై సోమవారం రాత్రి 8:00 గంటల సమయంలో దాడి ఘటనపై న్యాయం చేయాలని బాధితులు కోరారు. ఎరుకుల రామన్న తన ఇంటి దగ్గర మరో సామాజిక వర్గానికి చెందినవారు భయంకరమైన శబ్దాలతో టపాసులు కాలుస్తుండగా పిల్లలు భయపడుతున్నారని దూరంగా వెళ్లి టపాసులు కాల్చుకోవాలని తెలిపినందుకు మాకే ఎదురు చెబుతావా అంటూ కులం పేరుతో దూషించి వారిపై సుమారు 7మంది ముక్కుమ్మడిగా దాడి చేసినట్లు బాధితులు మీడియా ముందు తెలిపారు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న బోయ నరసన్న మరియు ఉదయ్ ఇద్దరు కలసి ఎరుకులధాన అంటూ అరుపులతో కర్రలతో ఇంటి పైకి దాడికి రాగా అడ్డుకోపోయిన మహిళల పట్ల కూడా విచక్షణరహితంగా దాడి చేసి అసభ్యకర పదజాలంతో దూషించారని అంతటితో ఆగకుండా వారి సామాజిక వర్గానికి చెందిన మరో కొందరు వ్యక్తులు దాడి చేసినట్లు తెలిపారు. తదనంతరం రోడ్డుపై కులం పేరుతో దుర్భాషలాడుతూ మీకు దిక్కున్న చోటికి వెళ్లి చెప్పుకోండి అంటూ ఇల్లు కాళీ చేసి వెళ్లకుంటే మీ ప్రాణాలు తీస్తాం అంటూ బెదిరించారని వారు తెలిపారు. అప్పటికే గాయాలతో ఉన్న వారిని చూసి పక్కనే ఉన్నా వ్యక్తులు మమ్మల్ని ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకెళ్లి చికిత్స చేయించి 1టౌన్ పోలీస్ వారికీ సమాచారం ఇవ్వగ పోలీస్ వారు వచ్చి దాడి పై వివరణ తీసుకొని సీఐ ఊర్లో లేరు రాగానే మీరు స్టేషన్కు వచ్చి కలవండి అని చెప్పారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్ ఆశ్రయిస్తే ఇందులో ఎస్సి ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఎరుకుల రవికుమార్ ఇరుగురి మధ్యన రాయబారీగా వచ్చి మీకు వారితో డబ్బులు ఇప్పిస్తాను మీరు కేసు పెట్టకండి అంటూ పదే పదే మా ఇంటికి వచ్చి చెప్తున్నాడని అలాగే సీఐతో నేను మాట్లాడుతానని కేసు ఎఫ్ ఐ ఆర్ కాకుండా అడ్డుకొని నేను రాజి చేపిస్తాను అని మాపై చాలా ఒత్తిడి పెట్టాడని తెలిపారు.

మాకు న్యాయం కావాలని వారి నుండి మాకు ప్రాణహాని ఉంది అని చేపిన వినకుండా ఎస్సి ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రవి కుమార్ మమల్ని చాలా ఇబ్బంది పెట్టారని మీడియా ముందు తెలిపారు. దళితగిరిజనులపై దాడి చేసిన వారికి ఒత్తసు పలుకుతున్నా ఇలాంటి వారిని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నుండి తొలగించాలని సబ్ కలెక్టర్ కి వారు ఫిర్యాదు చేశారు.ఈ విషయం తెలుసుకున్న నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాయలసీమ రిజినల్ ఇంచార్జ్ మోపిరి సూర్య మరియు కర్నూలు జిల్లా గౌరవ అధ్యక్షులు సునీల్ కుమార్ వారి బృందం తో గణేష్ సర్కిల్ లో బాధిత కుటుంబాన్ని ఇంటికి వచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నిందితులు ఎంతటి వారైనా శిక్షించేలా అధికారుల దృష్టికి తీసుకొస్తామని అవసరమైతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషను కలసి ఫిర్యాదు చేస్తామని భోరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ సభ్యులు రామన్న, వెంకటేష్, మహేష్, రవి, కళ్యాణ్, మారేష్ పాల్గొన్నారు.

ఈనెల 10వ తేదీలోపు ఫ్రీహోల్డ్ అసైన్మెంట్ భూముల వెరిఫికేషన్ పూర్తి చేయాలి

Division-wise abstract for the lands made freehold

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప, చీఫ్ బ్యూరో నవంబర్ 8 : పల్లె వెలుగు న్యూస్ ఈనెల 10వ తేదీలోపు ఫ్రీహోల్డ్ అసైన్మెంట్ భూముల వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు.

శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని బోర్డు మీటింగ్ హాల్ లో.. ఫ్రీహోల్డ్ అసైన్మెంట్ భూముల వెరిఫికేషన్ ప్రక్రియపై డిఆర్ఓ, ఆర్డీవోల సంబంధిత సెక్షన్ అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫ్రీహోల్డ్ అసైన్మెంట్ భూముల ధృవీకరణకు సంబంధించి జిల్లాలో పెండింగ్ లో ఉన్న అసైన్డ్, డాటెడ్, ఇనాం, షరతుగల పట్టా మొదలైన కేటగిరీలకు చెందిన భూములను రీవేరిఫికేషన్ చేయాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో.. ఈ నెల 10వ తేదీలోపు వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఫ్రీ హోల్డ్ అసైన్మెంట్ భూముల ధ్రువీకరణ పెండింగ్ లోఉన్న మండలాలను మండలాలపై సంబందిత ఆర్డీవోలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పక్కాగా తనిఖీ చేసి అవగాహన కల్పించి వేగవంతంగా పెండింగ్ ఉన్న భూముల ధృవీకరణను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అందుకోసం మండల స్థాయిలో తహశీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, విఆర్వోలు సంబంధిత అధికారులతో టీములుగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లాలోని ఎస్.మైదుకూరు మండలాన్ని.. ఫ్రీ హోల్డ్ ల్యాండ్స్ రి-వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహణకు పైలెట్ మండలంగా గుర్తించడం జరిగిందన్నారు. పెండింగ్ ఉన్న మండలాలలో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ

విషయమై ప్రత్యేక సారించాలని, పెండింగ్ ఉన్న మండలాల నుంచి నివేదిక అందించేలా చూడాలని డిఆర్ఓ, ఆర్డీవోలను ఆదేశించారు. ఇందులో తహసిల్దార్లకు ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ శ్రీనివాసులు, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్ర మోహన్, భానుశ్రీ లతోపాటు కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్, డేటెడ్ ల్యాండ్ డిటీలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అభివృద్ధి చెందితేనే..... దేశభి వృద్ధి... ఎమ్మెల్యే బుడ్డా

మహిళలనుమహారాణులుగా చూడాలన్నదే కూటమి ధ్యేయం,

స్వయం సహాయ సంఘాలకు శ్రీకారం చుట్టింది చంద్రబాబే,

సూపర్ సిక్స్ తో మహిళల సంక్షేమ అభివృద్ధికి పెద్ద పీఠ,

స్వయం సహాయక సంఘాలతో ముఖాముఖి నిర్వహించిన ఎమ్మెల్యే,

ఆత్మకూరు నవంబర్ 8 పల్లె వెలుగు న్యూస్ ఓ కుటుంబం అభివృద్ధి చెంది సమాజంలో ఉన్నంతగా ఉండాలంటే మహిళలదే కీలక పాత్ర అని మహిళలు ఆర్థికంగా ఎదిగి అభివృద్ధి చెందితేనే రాష్ట్ర దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని మహిళ సంక్షేమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు, శుక్రవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయ సంఘాల మహిళలతో ఎమ్మెల్యేతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు, స్వయం సహాయక సంఘాలు మహిళల అభివృద్ధికి ఎంతవరకు తోడ్పడుతున్నాయి, ఎలాంటి సహాయం అందుతుంది, స్వయం ఉపాధిగా ఏమేమి ఎంచుకున్నారు అనే అంశాలను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మహిళలను అడిగి తెలుసుకున్నారు, మహిళల తయారుచేసిన అల్లికలు తదితర వాటిని పరిశీలించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మహిళల సంక్షేమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని మహిళా మణులను మహారాణులుగా చూడాలన్న సంకల్పంతోనే సూపర్ సిక్స్ పథకాలను శ్రీకారం చుట్టి ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తుందని అన్నారు, కుటుంబ అభివృద్ధిలో మహిళది కీలకపాత్ర అని మహిళ అభివృద్ధి చెందిన నాడు ఆ గ్రామం రాష్ట్ర దేశం అభివృద్ధి చెందుతుందని అందుకే మహిళ సంక్షేమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీఠ వేసింది అన్నారు, అన్ని రంగాల్లో మహిళలను భాగస్వామ్యం చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయం సహాయక సంఘాలకు శ్రీకారం చుట్టిందే చంద్రబాబు నాయుడు అని అన్నారు, అదే నేడు మొక్కై మానై మహావృక్షంగా మారి మహిళలకు ఆర్థిక బలోపేతాన్ని ఇస్తుందని అన్నారు, వైసిపి పాలకులు మహిళ ఆర్థిక స్థితిగతులను దిగజార్చి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు, అయినప్పటికీ కూటమి ప్రభుత్వం మహిళ సంక్షేమ అభివృద్ధిలో రాజులేని పాలన సాగిస్తూ ఇచ్చిన పథకాలను అమలు చేసి మహిళలకు అండగా నిలిచింది అన్నారు, మహిళలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తూ వారి ఎదుగుదలకు ఉపయోగపడే ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తామని అన్నారు, ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మెల్యే బుడ్డ స్వయం సహాయక సంఘాలు మహిళలకు దిశ నిర్దేశకాలను సూచనలు ఇచ్చి వివరించారు, ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్ మండల అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి, టిడిపి నాయకులు వంగాల శివరాంరెడ్డి, కలిముల్లా అబ్దుల్లాపురం భాష, షాబుద్దీన్, టిడిపి నాయకులు కార్యకర్తలు స్వయం సహాయక సంఘాల మహిళలుతదితరులు పాల్గొన్నారు,

శ్రీశైల దేవస్థానం
కార్తీక మాసోత్సవాలు
2024 వరకు

శ్రీశైల దేవస్థానం
కార్తీక మాసోత్సవాలు

కార్తీక మాసోత్సవాలు
02-11-2024
2024 వరకు
ధార్మిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైల దేవస్థానం లో సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైలం. నవంబర్ 08 పల్లె వెలుగు న్యూస్

శ్రీశైల దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా పంచమ వేదనృత్యాలయం, విజయవాడ వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కార్యనిర్వహణాధికారి చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణపతి ప్రార్థన, మూషికవాహన, నమశ్శివాయతే, ఆనందతాండవం, శివతాండవం, భో...శంభో తదితర గీతాలకు ఎల్. లక్ష్మిభువనేశ్వరి, పి. దత్త వైష్ణవి, పి.శివాని, పి. శ్రావణి, కె. తీర్థ, నవ్య తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. అలాగే రెండవ కార్యక్రమములో భాగంగా డి. లక్ష్మిమహేష్ భాగవతార్, కర్నూలు వారిచే శివపార్వతీకల్యాణం హరికథాగానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కీబోర్డు సహకారాన్ని శ్రీ బి. ఆంజనేయులు, మృదంగ సహకారాన్ని బి. ప్రసాద్ అందించనున్నారు. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి.

శ్రీశైల దేవస్థానం
కార్తీక మాసోత్సవాలు
02-11-2024
2024 వరకు
మరియు సాంస్కృతిక కార్యక్రమాలు

టిడిపి నాయకులపై అబాండాలు వేయడం సరికాదు మాజీ జెడ్పిటిసి చాంద్బాషా

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్8 పల్లె వెలుగు న్యూస్

లైసెన్సులు లేకుండా షాపులు నడుపుతుంటే అధికారులు షాపులు మూయించారని తమ స్వంత ప్రయోజనాల కోసం ముస్లిం కమిటీలమని చెప్పుకుంటూ టిడిపి నేతలపై అబండాలు వేయడం సరికాదని మాజీ జెడ్ పి టి సి సుద్దపల్లె చాంద్ బాషా, టిడిపి నాయకులు కుందూరు హర్షవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ హుస్సేన్ భాష, ముబారక్ చికెన్ సెంటర్ ఓనర్ షరీఫ్ లు అన్నారు. శుక్రవసరం స్థానిక టిడిపి కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఆళ్ళగడ్డ పట్టణానికి చెందిన హర్ష వర్ధన్ రెడ్డి తనను బెదిరించి చికెన్ షాపు ను మూయించాడని తిరిగి తన షాపు ను ఓపెన్ చేయించాలని ఎ ఎన్ ఆర్ చికెన్ షాపు యజమాని, బీరువాల భాష లు ఆరోపించడం శోచనీయం అన్నారు. ముస్లిం అనే ముసుగుతో ముస్లిం మైనారిటీ లను అడ్డం పెట్టుకొని వారు చేస్తున్న ఆరాచకాలను కప్పిపెట్టుకొని టిఫిపి నేతలపై నిందలు వేయడం సరికాదు అన్నారు. గత వైసిపి పాలనలో ఐదు సంవత్సరాలలో ఒక కేజీకి మిగిలిన ప్రాంతాలతో పోలిస్తే ఆళ్లగడ్డలో ఎక్కువ వసూలు చేయడం జరిగిందనారు.

ఏఎన్ఆర్ భాష, బీరువా ల భాష లు పొలిటికల్ గా వైసీపీలో ఉంటూ ఇప్పుడు తెలుగుదేశం పార్టీ పైన, ఇప్పుడున్న నాయకత్వం మీద బురద చల్లుతున్నారని అన్నారు. మోసాలు , కబ్జాలు , దాడులు చేస్తు , చనిపోయిన

కోళ్లను హెూటళ్ళకు వేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవలని వారు అధికారులను కోరారు.

శ్రీ మద్దిలేటీ స్వామి ఆలయంలో తిరుచ్చి వేడుకలు.

బేతంచెర్ల నవంబర్ 8 పల్లె వెలుగు న్యూస్ బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామపు పొలిమేరలో వెలసిన లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవము, ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రము అగు శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో శుక్రవారం నాడు తిరుచ్చి వేడుకలను ఉప కమిషనర్, శ్రీ మద్దిలేటి స్వామి దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించడం జరిగింది. వేకువ జాము నుండే అర్చక బృందం శ్రీ మద్ధిలేటీ స్వామివారికి వేద మంథచరణాలు పుష్పాలంకరణ అలంకరణ చేసి వేదమంత్రోచ్ఛ రణాలు గావించి, పుష్పాలంకరణ చేసి పల్లకిలో శ్రీ మద్దిలేటి స్వామికి తిరుచ్చి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, దేవలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

పకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గుచూపాలి,

ఆత్మకూరు నవంబర్ 8 పల్లె వెలుగు న్యూస్ రసాయనిక ఎరువులు మందులు వాడి పంటలను సాగు చేయడం వల్ల పెట్టుబడి పెరగడం దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టంవాటిల్లుతుందని ప్రతి రైతు పకృతి వ్యవసాయం వైపు మొగ్గ చూపాలని అర్బన్ రైతు భరోసా కేంద్రం మాజీ చైర్మన్ షేక్ బైరాపురం మహబూబ్ బాషా అన్నారు, శుక్రవారం పట్టణ పరిధిలోని పంటలను పరిశీలించిన మహబూబ్ బాషా మాట్లాడుతూ సాంకేతిక కొంత పుంతలు తొక్కుతుంటే రైతులు ఆ వైపుగా అడుగులు వేస్తూ పాత వ్యవసాయ పద్ధతులను మరిచి పంటల సాగులోఅధికంగారసాయనాలను వాడుతున్నారని అన్నారు, దీనివల్ల పెట్టుబడి పెరగడంతో పాటు రసాయనాల వల్ల పండించిన ఆహారపదార్థాలను తినడం వల్ల రోగాల బారిన పడే ప్రమాదం అధికంగా ఉందన్నారు, రసాయనాల ద్వారా పంటలను సాగు చేయడం వల్ల భూసారం తగ్గి రాను రాను పంట దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు, తక్కువ పెట్టుబడి అధిక దిగుబడి నిచ్చే పకృతి వ్యవసాయం వైపు ప్రతి రైతు మొగ్గుచూపాలని కోరారు, పకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతులు పంటలు సాగు చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సహకరిస్తూ ప్రోత్సాహకాన్ని అందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు,

గర్భిణులపై నిర్లక్ష్యం వద్దు

వెలగవలస పాఠశాలలో విద్యార్థులతో పద్యాలు చదివిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

సాలూరు రూరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): గర్భిణులపై నిర్లక్ష్యం చూపరాదని కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ తెలిపారు. శుక్రవారం కురుకూటి, వెలగవలసలో గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల్లో రక్తహీనత నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాని, హైరిస్క్ గర్భిణులను ముందస్తుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో జాయిన్ చేయాలని సూచించారు. ఈ విషయంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షయ రోగులు సక్రమంగా మందులు వాడేలా ఏఎన్ఎంలు పర్యవేక్షించాలన్నారు. సికిల్ సెల్ ఎనిమియాతో బాధపడుతున్న కురుకూటికి చెందిన ఇంటర్ విద్యార్థి హేమలతను జిల్లా ఆసుపత్రికి తరలించాలని, అవసరమైతే రక్తమార్పిడి చేయించాలని తోణాం వైద్యుడు అజయ్‌ను ఆదేశించారు.

ప్రతి శుక్రవారం గ్రామదర్శిని జిల్లాలో ప్రతి శుక్రవారం గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించనున్నట్టు కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు నేరుగా ప్రజల వద్దక వెళ్లి.. వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించనున్నారని చెప్పారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో దశల వారీగా అన్ని పంచాయతీల్లో గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తోటపల్లి వేంకటేశ్వరస్వామి, కోదండ రామాలయ పునర్నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని, దాతలు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఆలయ నిర్మాణ పనుల ప్రగతిపై సంబంధిత అధికారులతో ఆయన చర్చించారు. దేవాలయ అభివృద్ధికి మాస్టాన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. పార్వతీపురం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు వ్యాపార సంస్థలు, దాతలు ముందుకు రావాలని కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ కోరారు. ఒక్కో ప్రాంతాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని సూచించారు. పార్కులు, ముఖ్య కూడళ్లలో వాటర్ ఫౌంటైన్, సెల్ఫీ పాయింట్లు, హెూటళ్లు, శ్మశాన వాటిక ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు.

యూత్‌ని ఊపేసిన 'శాంతాబాయి' అసలు పేరు తెలుసా



సోషల్ మీడియా వచ్చాకా ఎంతో మంది సెలబ్రిటీస్ పుట్టుకొస్తున్నారు. ఎదో ఒక వీడియో, రీల్ తో ఫేమస్ అయ్యి ట్రెండ్ అవుతున్నారు. అయితే సోషల్ మీడియా స్ట్రోమ్ లేని కాలంలోనే దేశవ్యాప్తంగా స్ట్రోమ్ క్రియేట్ చేసిన శాంతాబాయి మీకు గుర్తుందా? ఎందుకు ఉండద్దు 2015 నుండి తెలుగు రాష్ట్రాలలో చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి డీజే ఫంక్షన్స్ లో మోగిన పాట 'శాంతాబాయి శాంతాబాయి'. సోషల్ మీడియా స్ట్రోమ్ వచ్చాక కూడా తన క్రేజ్ పడిపోలేదు. సోషల్ మీడియాలో ఎప్పుడు యాక్టివ్ గా ఉంటూ.. ఓల్డ్ అండ్ న్యూ సాంగ్స్ తో ట్రెండ్ అవుతోంది. అయితే చాలామందికి 'శాంతాబాయి' నేపథ్యం, ఒరిజినల్ పేరు తెలియవు. ఇంతకీ ఆమె ఒరిజినల్ పేరు ఏంటంటే..

జానపద, లోకల్ సాంగ్స్ చేస్తూ కెరీర్ స్టార్ట్ చేసిన 'శాంతాబాయి'ది మహారాష్ట్ర. 2015లో ఆమె 'శాంతాబాయి' అనే మరాఠి సాంగ్‌తో సెన్సేషనల్ వైరల్‌గా మారి దేశం మొత్తం 'శాంతాబాయి'గా పరిచయమైంది. ఈమె అసలు పేరు రాధికా పటేల్. ప్రస్తుతం ఆమె ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వేదికలుగా రీల్స్, వీడియోలు చేస్తూ ట్రెండ్ అవుతున్నారు. ఇంకా ఆమెకి పెద్దగా వయసు మీదపడకపోవడంతో యూత్ నుండి నడి వయస్కుల వరకు అందరిలోనూ మంచి ఫ్యాన్ ఫాలోయింగ్‌ని సంపాదించుకుంది.

త్రిప్తి డిమ్రిపై సంచలన వ్యాఖ్యలు చేసిన నటి



'యానిమల్' (%ూఅఱఎaశ్రీ%) సినిమాతో నేషనల్ క్రష్‌గా మారిన నటి త్రిప్తి డిమ్రి(%ుతీఱజ్‌ుఱ ణఱఎతీఱ%). ప్రస్తుతం ఆమె బాలీవుడ్‌లో వరుస సినిమాలు, హిట్స్‌తో దూసుకుపోతుంది. ఈ నేపథ్యంలోనే సెన్సేషనల్ మోడల్, బాలీవుడ్ యాక్ట్రెస్ ఉర్ఫీ జావేద్ త్రిప్తిపై సంచలన కామెంట్స్ చేశారు. దీంతో ఇప్పుడు ఆ వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఇంతకీ ఎం జరిగిందంటే..

నటి ఉర్ఫీ జావేద్ విచిత్రమైన వస్త్రధారణతో ఎప్పుడు మీడియా కెమెరాల ముందు మెరుస్తూ ఉంటుంది. తన ఫ్యాషన్ ఛాయిస్, స్టేట్మెంట్స్‌తో వార్తల్లో నిలుస్తుంది. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. 'యానిమల్' బ్యూటీ, బాలీవుడ్ బిజీ యాక్ట్రెస్ త్రిప్తి డిమ్రిపై హాట్ కామెంట్స్ చేశారు. ఈ ఇంటర్వ్యూలో ఉర్ఫీ మాట్లాడుతూ.. త్రిప్తి అంటే చాలా ఇష్టమని తెలిపింది. తను చూడటానికి కూడా బాగుంటుంది, డ్రెస్సింగ్ స్టైల్ కూడా ఇష్టం అన్నారు. కానీ.. త్రిప్తి డ్యాన్స్ అంటే అసలు ఇష్టం ఉండదని చెప్పింది. 'విక్కీ విద్యా కా వో వాలా వీడియో' మూవీలోని త్రిప్తి వేసిన స్టెప్పులు ఏమాత్రం బాగోలేవని, ఆమె డ్యాన్స్ కోచింగ్‌కి వెళ్తే బాగుంటుందని సూచింది. మరోవైపు ఈ సినిమాలోని సాంగ్స్ అన్ని హిట్ అయ్యి ట్రెండింగ్‌లో కొనసాగుతున్నాయి.

ఇక 'యానిమల్' సినిమాలో చిన్న కామియోతో నేషనల్ క్రష్‌గా మారిన త్రిప్తి .. 2017లో బాబీ డియోల్, సన్నీ డియోల్ నటించిన 'పోస్టర్ బాయ్స్' సినిమాతో తెరంగ్రేటం చేసి ఖాలా, అనుష్క శర్మ నిర్మించిన 'బుల్బుల్' సినిమాలతో నటిగా విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. రీసెంట్‌గా విక్కీ కౌశల్‌తో 'బ్యాడ్ న్యూస్' మూవీతో ఆమె మరో సూపర్ హిట్ సాధించారు. అలాగే నెక్ట్స్ రాజ్ కుమార్ రావ్‌తో 'విద్యా కా వో వాలా వీడియో', 'భూల్ భులయ్యా 3' సినిమాలతో హిట్ స్ట్రీక్ కంటిన్యూ చేస్తోంది. వీటితో పాటు తమిళ చిత్రం 'పరియేరుమ్ పెరుమాల్' హిందీ రీమేక్ 'ధడక్ 2'తో స్ట్రాంగ్ లైనప్‌తో కనిపిస్తారు.

విజయ్ దేవరకొండ 'సాహిబా' గురించి తెలుసా..

గతేడాది 'హీరియే హీరియే' సాంగ్‌తో సంచలనం సృష్టించిన బాలీవుడ్ సెన్సేషనల్ సింగర్ జస్లీన్ రాయల్. అలాగే అద్భుతమైన సాంగ్స్ కంపోజ్ చేసి ప్రతి మ్యూజిక్ యాప్స్ చాట్ బస్టర్‌లలో టాప్‌లో నిలిచారు. ఇక 'హీరియే హీరియే' సాంగ్ కంపోజ్ చేసిన ఆమె ఇందులో ఫిమేల్ లీడ్‌గా దుల్కర్ సరసన స్క్రీన్ షేర్ చేసుకుంది. మరోవైపు బాలీవుడ్ స్టార్ సింగర్ అర్జిత్ సింగ్ మేల్ వాయిస్‌తో నేపథ్య గానం అందించారు.

కుమారుడి పెళ్లిలో కన్నీటితో కూలబడిన స్టార్ యాక్టర్

కుమారుడి పెళ్లిలో కన్నీటితో కూలబడ్డారు స్టార్ యాక్టర్. కుమారుడికి పెళ్లయితే మంచిదే కదా.. మరి ఎందుకు కన్నీరు పెట్టుకోవడం. అందులోనూ పెళ్లి కొడుకు తండ్రి కన్నీళ్లు పెట్టుకోవడం ఏంటి? అనే అనుమానాలు రావడం సహజమే. మరి ఆలస్యమెందుకు.. ఈ కన్నీటి వెనుక కథేంటో తెలుసుకుందాం పదండి..

కుమారుడి పెళ్లిలో కన్నీటితో కూలబడ్డారు స్టార్ యాక్టర్. ఇంతకీ ఎవరా యాక్టర్? ఏమా కన్నీటి కథ? అనుకుంటున్నారా? ఆ వివరాల్లోకి వెళితే.. తమిళ నటుడు నెపోలియన్ (%చీaజూశీశ్రీవశీఅ%) గుర్తున్నాడు కదా. జపాన్‌లో ఆయన కొడుకు ధనూష్ పెళ్లి అంగరంగ వైభవంగా జరిగింది. పెళ్లి ఫొటోలు విడుదలై ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. పెళ్లయితే మంచిదే కదా.. మరి ఎందుకు కన్నీరు పెట్టుకోవడం. అందులోనూ పెళ్లి కొడుకు తండ్రి కన్నీళ్లు పెట్టుకోవడం ఏంటి? అనే అనుమానాలు రావడం సహజమే. ఈ కన్నీటి వెనుక కథ తెలియాలంటే.. ఫస్ట్ నెపోలియన్ కుమారుడు ధనూష్ గురించి తెలుసుకోవాలి.

నటుడు నెపోలియన్‌కు ఇద్దరు కుమారులు ధనూష్ మరియు కునాల్. ఇందులో నెపోలియన్ పెద్ద కుమారుడు ధనూష్‌కు చిన్నప్పటి నుంచి మస్కులర్ డిస్ట్రోఫీ అనే అరుదైన వ్యాధి ఉంది. ఒకానొక దశలో వ్యాధి తీవ్రమై ధనూష్‌కి పదేళ్లకు పైగా నడవలేని పరిస్థితి ఏర్పడింది. ఆ తర్వాత సిద్ధ వైద్య పద్ధతిలో చికిత్స అందిస్తోన్న నెపోలియన్.. కొడుకుకు కావాల్సిన వైద్య సదుపాయాలు అమెరికాలోనే ఉండడంతో కుటుంబంతో సహా అమెరికా వెళ్లి స్థిరపడ్డారు.

కొన్నేళ్ల క్రితం యూట్యూబర్ ఇర్ఫాన్ నెపోలియన్ ఇంటికి వెళ్లినప్పుడు నెపోలియన్‌కి తన కొడుకుపై ఉన్న ప్రేమ ఏ స్థాయిలో ఉందో వెలుగులోకి వచ్చింది. నెపోలియన్ కొడుకు ధనూష్.. ఇర్ఫాన్‌కి వీరాభిమాని కాబట్టి, అతన్ని ప్రత్యక్షంగా చూసేందుకు ఇర్ఫాన్ అతని ఇంటికి వెళ్లి అమెరికాలో తన కుమారుడి కోసం నెపోలియన్ కట్టించిన ప్యాలెస్ వీడియోను విడుదల చేశాడు. ఈ వీడియో చూసిన చాలా మంది ఓ తండ్రికి కొడుకుపై ఇంత ప్రేమ ఉంటుందా.. అని ఆశ్చర్యపోయారు. ఎందుకంటే నెపోలియన్ ఆ ఇంట్లో కొడుకుకు కావాల్సిన అన్ని సౌకర్యాలు సమకూర్చాడు.

ఇప్పుడు తన కుమారుడి పెళ్లిని అంబానీ కంటే గొప్పగా జపాన్‌లో జరిపించాడు. ఈ పెళ్లిలో నెపోలియన్ ఎమోషనల్ అయ్యారు. అసలు తన కుమారుడికి నయం అవుతుందా? అని ఎంతో కాలంగా బాధపడిన తను.. అతని సంతోషం కోసం ఎన్నో సమకూర్చడం విశేషం. ఇప్పుడా కుమారుడికి అంగరంగ వైభవంగా పెళ్లి జరిపించి.. సినిమాలలో చూపించినట్లుగా ఆనంద భాష్పాలతో కూలబడినట్లుగా తెలుస్తోంది. తిరునల్వేలికి చెందిన అక్షయ అనే అమ్మాయితో ధనూష్ వివాహం జరిగింది. ఈ వివాహానికి దగ్గరి బంధువులతో పాటు తమిళ సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు కూడా హాజరయ్యారు. మొదటి నుండి జపాన్ వెళ్లాలనే డ్రీమ్ ఉన్న తన కొడుకుకి.. జపాన్‌లో వివాహం జరిపించి.. తండ్రిగా తన గొప్పతనాన్ని చాటుకున్నారు నెపోలియన్.

ఏ హీరోకైనా.. ఒక్క శుక్రవారం చాలు



'క' సినిమా విడుదలకు ముందు ఫైర్ స్పీచ్ ఇచ్చిన కిరణ్ అబ్బవరం మరోసారి 'క' సక్సెస్ మీట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒక్క శుక్రవారం చాలు హీరోల తలరాత మార్చడానికి అన్నట్లుగా చెబుతూ.. సినిమా విడుదలకు ముందు నెగిటివ్ కామెంట్స్ చేసిన వారికి కౌంటర్ ఇచ్చారు. ఇంకా కిరణ్ ఏమన్నారంటే..

ఏ హీరోనూ అతని మార్కెట్‌ను బట్టి డిసైడ్ చేయవద్దు.. ఎందుకంటే ఒక్క శుక్రవారం చాలు ఆ నెంబర్స్ మారిపోవడానికి.. అని అన్నారు హీరో కిరణ్ అబ్బవరం (%ఖఱతీaఅ-ూఎఎaఙaతీaఎ%). ఆయన హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'క' (%ఖa వీశీఙఱవ%). దీపావళి కానుకగా వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ సక్సెస్‌ను సొంతం చేసుకుని విజయవంతంగా థియేటర్లలో ప్రదర్శితమవుతోంది. ఇప్పటికే ఈ సినిమాను దీపావళి విన్నర్‌గా ట్రేడ్ వర్గాలు సైతం డిక్లేర్ చేశాయి. ఆడియెన్స్ నుంచి వస్తోన్న సూపర్బ్ స్పందనతో 'క' సినిమా దిగ్విజయంగా రెండో వారంలోకి అడుగుపెడుతోన్న సందర్భాన్ని పురస్కరించుకుని తాజాగా మేకర్స్ గ్రాండ్ సక్సెస్ మీట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ.. మా 'క' సక్సెస్ మీట్‌కు వచ్చి బ్లెస్ చేసిన పెద్దలకు.. మా మూవీని ఇంత పెద్ద సక్సెస్ చేసిన ప్రేక్షక దేవుళ్లకు కృతజ్ఞతలు. నాపై ప్రేమ చూపిస్తున్న ప్రతి ఒక్కరినీ గుర్తుంచుకుంటాను. 'క' రిలీజ్‌కు ముందు నెగిటివ్‌గా మాట్లాడిన వారు 99 పర్సెంట్ ఉండేవారు. పెద్ద సినిమాల మధ్య మీ సినిమా ఎందుకు అన్నవారూ ఉన్నారు. మంచి మూవీ అని చెప్పినా ఎవరూ నమ్మలేదు. కానీ మేము చెప్పిన విషయాన్ని ఇప్పుడు ప్రేక్షకులే నిజం చేశారు. మా టీమ్ అందరికీ ఈ మూవీ సక్సెస్ క్రెడిట్ ఇస్తాను. సక్సెస్ ఫెయిల్యూర్స్ నా ఒంటికి పట్టవేమో, అందుకే ఫెయిల్యూర్, సక్సెస్‌కు ఒకేలా రియాక్ట్ అవుతున్నాను. నాకు సక్సెస్ కంటే నా జర్నీ ముఖ్యం. ఈ జర్నీనే సంతృప్తినిస్తోంది. మరెంతో మంది కొత్త దర్శకులను పరిచయం చేయాలి. ఒక్కటి మాత్రం చెబుతున్నాను.. ఏ హీరోనూ అతని మార్కెట్‌ను బట్టి డిసైడ్ చేయవద్దు.. ఒక్క శుక్రవారం చాలు ఆ నెంబర్స్ మారిపోవడానికి. మా మూవీని ఆదరిస్తున్న వాళ్లను పర్సనల్‌గా వచ్చి కలుస్తాను. మీ ప్రోత్సాహంతో మరిన్ని మంచి మూవీస్ చేస్తానని అన్నారు.

ముఖ్య అతిథిగా హాజరైన సందీప్ కిషన్ మాట్లాడుతూ.. కిరణ్ నటించిన 'రాజావారు రాణిగారు' సినిమా తర్వాత మళ్లీ 'క' మూవీ ఫంక్షన్‌కు వచ్చాను. తన కెరీర్‌ను మొదటి నుంచీ చూస్తున్నా.. మంచి సక్సెస్‌లు అందుకున్నాడు. మధ్యలో రెండు మూడు సినిమాలు ఫెయిల్ అయినప్పుడు చాలా కామెంట్స్ వచ్చాయి. ఒకరి ఫెయిల్యూర్‌ను ఇంతగా సంతోషపడతారా అనిపించింది. ఇలాంటి నెగిటివిటీని తట్టుకుని ఈరోజు 'క' వంటి సూపర్ హిట్ సినిమా చేశాడు. ఆ సినిమాను పండక్కి రిలీజ్ చేసి ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాడు. కిరణ్‌ను చూస్తుంటే గర్వంగా ఉంది. ఎంతో మందికి తను స్ఫూర్తి. ఈరోజు ప్రేక్షకులు మంచి సినిమా చేసిన వారిని తప్పకుండా ఆదరిస్తున్నారు. దర్శకులు సుజీత్, సందీప్ గురించి ప్రశంసలు వస్తున్నాయి. మీరిద్దరు రాజ్ డీకే అంత పేరు తెచ్చుకోవాలి. 'క' టీమ్ అందరికీ నా కంగ్రాట్స్ అని చెప్పుకొచ్చారు.

ప్రముఖ నటుడు మృతి.. విషాదంలో పరిశ్రమ



టెలివిజన్ నటుడు నితిన్ చౌహాన్ (%చీఱ్‌ఱఅ జష్ట్రబష్ట్రaఅ%) మృతి చెందారు. ముంబైలోని తన అపార్ట్‌మెంట్‌లో ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన వయస్సు ప్రస్తుతం 35 సంవత్సరాలు. నితిన్ చౌహాన్ మృతి చెందిన విషయాన్ని నితిన్ చౌహాన్ స్నేహితులు సుదీప్ సాహిర్, విభూతి ఠాకుర్ ధ్రువీకరించారు. నితిన్ స్వస్థలం ఉత్తరప్రదేశ్ అలీగఢ్. చిన్నప్పటి నుండి సినిమాలపై ఇష్టంతో పెరిగిన నితిన్.. నటన నేర్చుకుని నటుడిగా మారేందుకు ముంబైకి వచ్చారు. ముంబైనే నివాసంగా మార్చుకున్నారు. 'దాదాగిరి 2' అనే రియాలిటీ షో విజేతగా నిలిచారు.

ఆ షో తర్వాత నితిన్ చౌహాన్ పేరు బాలీవుడ్‌లో బాగా వైరల్ అయింది. ఆ షో అనంతరం నితిన్ చౌహాన్ 'స్ప్లిట్స్ విల్లా 5', 'జిందగీ డాట్ కామ్', 'క్రైమ్ పెట్రోల్' వంటి రియాలిటీ షోలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఆయన 'తేరా యార్ హూన్ మైన్'లో నితిన్ చివరిసారిగా స్క్రీన్‌పై కనిపించారు. ఇప్పుడిప్పుడే నటుడిగా తన పరిధిని విస్తరించుకుంటున్న నితిన్ చౌహాన్ సడెన్‌గా మృతి చెందడంతో ఒక్కసారిగా టెలివిజన్ పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది.

మరో వారం రోజుల్లో నితిన్ 36వ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు స్నేహితులు ప్లాన్ చేస్తుండగా.. ఇంతలోనే ఇలా జరిగిందంటూ ఆయన సన్నిహితులు విలపిస్తున్నారు. నితిన్ చౌహాన్ ఆత్మహత్యపై అనుమానాలు ఉన్నట్లుగా ఆయన బంధువులు, స్నేహితులు తెలపడంతో..

పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసలు ఆయన ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలను, అసలు ఆత్మహత్యేనా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నట్లుగా తెలుస్తోంది. త్వరలోనే నితిన్ చౌహాన్ మృతికి సంబంధించి పూర్తి వివరాలు తెలియనున్నాయి.

బతకనివ్వం.. సల్మాన్‌కి స్ట్రాంగ్ ఛాలెంజ్

సల్మాన్ ఆప్త మిత్రుడు, ఎన్సీపీ నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ అనంతరం బిష్ణోయ్ గ్యాంగ్ సల్మాన్ ఖాన్‌ని టార్గెట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు సల్మాన్‌కి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసిన వరుస బెదిరింపు కాల్స్ ఇబ్బంది పెడుతున్నాయి. తాజాగా మరోసారి సల్మాన్‌కి ఛాలెంజ్ విసురుతూ ముంబై ట్రాఫిక్ కంట్రోల్ రూమ్‌కి కాల్ చేశారు. ఇంతకీ వాళ్ళు ఏమన్నారంటే..

సల్మాన్ ఖాన్-లారెన్స్ బిష్ణోయ్ ఈ చర్చ దేశంలో సంచలనం సృష్టిస్తుంది. ఈ క్రమంలోనే చాలా మంది రెండు వర్గాలుగా చీలిపోయి కొందరు సల్మాన్‌కి మరికొందరు బిష్ణోయ్ గ్యాంగ్‌కి సపోర్ట్ చేస్తున్నారు. అయితే సల్మాన్ ఖాన్‌ని సపోర్ట్ చేస్తూ ఒక గేయ రచయిత పాట రాశారు. ఇందులో లారెన్స్ బిష్ణోయ్ పేరును కూడా ప్రస్తావించడంతో కొందరు ముంబై ట్రాఫిక్ పోలీసులకు కాల్ చేశారు. ఆ పాట రాసిన గేయ రచయిత నెల రోజుల్లో దారుణమైన పరిస్థితి ఎదురుకోవాల్సిందని, ముందులాగ రచనలు చేయలేరని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చాడు. ఇక సల్మాన్‌కి దమ్ముంటే సదురు రచయితకి ఎం కాకుండా కాపాడుకోవాలని ఛాలెంజ్ విసిరారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

మరోవైపు సల్మాన్ ఖాన్‌ని వరుస బెదిరింపు కాల్స్‌తో ఆందోళనపరిచిన కొందరు ఇప్పుడు 'షారుఖ్ ఖాన్'ని టార్గెట్ చేశారు. ఎవరు ఊహించని విధంగా ఇప్పుడు కొందరు బాలీవుడ్ 'బాద్ షా' షారుఖ్‌ని టార్గెట్ చేశారు. చంపేస్తామని కాల్ చేసి బెదించారు. దీంతో పోలీసులు యాక్షన్‌లోకి దిగారు.

దీంతో ముంబైలోని బాంద్రా పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. అయితే ఈ కాల్ చేసింది ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్ నివాసి ఫైజాన్‌గా గుర్తించినట్లు తెలిసింది. అయితే మూలలను గుర్తించిన పోలీసులు రాయ్‌పూర్ లో విచారం చేపట్టారు. కాగా, బాబా సిద్ధిఖీ, షారుఖ్, సల్మాన్‌ల మధ్య మంచి స్నేహం ఉంది.